ప్రజాశక్తి
మంగళవారం 5 సెప్టెంబర్ 2023
5
పార్వతీపురం మన్యం

ఓటరు జాబితా పక్కాగా ఉండాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఇంటింటి విచారణలో భాగంగా తప్పులేని ఓటరు జాబితా రూపొందించాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం ఓటరు జాబితా తయారీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటింటి ఓటరు విచారణ చేసి శాశ్వతంగా గ్రామాలను వదలిన వారిని, మృతి చెందిన వారిని, డుప్లికేట్ ఎంట్రీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తొలగించే కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ నెల 7 నాటికి పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఒ జె.వెంకట రావు, ఆర్‌డిఒ కె.హేమలత పాల్గొన్నారు.

కొమరాడలో ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ; కురుపాంలో నిరసన తెలుపుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు; బలిజిపేటలో తహశీల్దార్‌కు వినతిని అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

సమరభేరిలో సిపిఎం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ
మండల కార్యాలయాల వద్ద నిరసనలు

ప్రజాశక్తి - కొమరాడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పుకొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్త సమరభేరి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని మండల కార్యాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యాన సోమవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా కొమరాడలో జరిగిన నిరసనలో పాల్గొన్న సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు రైతులను, కార్మికులను, సామాన్యులను, వ్యవసాయ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసేలా ఉన్నాయని అన్నారు. ఇటీవలి సందర్భంలో విద్యుత్ సంస్కరణల ప్రభావంతో విద్యుత్ ఛార్జీలు భారీగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఎంతో మేలు చేసే వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే దానికి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు పలకడం అన్యాయమని విమర్శించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, ధరలు అదుపు చేయాల్సిన ఈ రెండు ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకొని కార్పొరేట్లకు సహాయపడే విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ సిహెచ్ రాధాకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి, వెంకటేష్, జర్నన్న, శివుని నాయుడు, ప్రసాదు, రాము, లక్ష్మణ, రామారావు వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు, ప్రజలు పాల్గొన్నారు. **కురుపాం :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నానుద్దేశించి జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ట్రూ అప్ ఛార్జీలు పేరుతో నెలనెలా విద్యుత్ బిల్లులు పెంచుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజలపై మోపుతున్న భారాలను రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు వ్యతిరేకించడం లేదని, కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఎ.సాంబమూర్తికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎన్ .సింహాచలం, వి .వాసు, అంగద, బి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి లక్ష్మునాయుడు, మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, గవర వెంకటరమణ వినతిని అందజేశారు. కార్యక్రమంలో ఆర్.రాము, బి.అప్పారావు, ఆర్.రమణమూర్తి, వై.రామారావు, వై.ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. **భామిని :** ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా జరిగింది. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు మాట్లాడారు. అనంతరం తహశీల్దార్‌కు, ఎంపిడిఒకు వినతిని అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్నయకులు, జె.జగన్నాథం, కె.మిన్నరావు, కె.ప్రసాద్, జె.ప్రసాద్, కె.భాస్కర్‌రావు, నాయకులు పాల్గొన్నారు. **గరుగుబిల్లి:** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బివి రమణ ఆధ్వర్యాన జరిగిన ధర్నాలో సిపిఎం మండల నాయకులు దాసరి వెంకట నాయుడు, కరణం రవీంద్ర, కలిశెట్టి జగ్గారావు, ఆదినారాయణ, బాబురావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **సాలూరు:** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్వై నాయుడు ఆధ్వర్యాన పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఇంఛార్జి కమిషనర్ సూరి నాయుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు టి.రాముడు,టి.శంకరరావు పాల్గొన్నారు. **గుమ్మలక్ష్మీపురం :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కోలక అవినాష్ ఆధ్వర్యాన తొలుత గుమ్మలక్ష్మీపురం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండంగి రమణ, నాయకులు పువ్వల తిరుపతిరావు, బిడ్డిక శంకర్ రావు, బిడ్డిక సత్యం, ఎం సన్యాసిరావు, పి మోహన్ రావు, పాండురంగారావు, నాయకులు మహిళలు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు. **పార్వతీపురంరూరల్ :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఇందిరా, పట్టణ కార్యదర్శి గొర్లి.వెంకటరమణ, నాయకులు రెడ్డి శ్రీదేవి, బంటు దాసు, కె.రామస్వామి, పాకల సన్యాశిరావు, బంకురు సూరిబాబు, పి.రాజశేఖర్, రాము, గౌరమ్మ, డి.పండు, కె.రాజు, జి. తులసి, స్థానికులు పాల్గొన్నారు. **బలిజిపేట :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సిపిఎం ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సిపిఎం నాయకులు వై.మన్మథరావు, గేదెల సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో వంజరాపు సత్యంనాయుడు, బొద్దాన భానుమూర్తి, నల్ల ఈశ్వరరావు, పిసా వెంకటస్వామి, వెన్నెల వేణుగోపాలు, గంట్యాడ బలరామ నాయుడు, ఆవు సాంబమూర్తి, బంకూరి గౌరినాయుడు, దన్నాన త్రినాథ, తదితరులు పాల్గొన్నారు. **గుమ్మలక్ష్మీపురం:** సమరభేరి కార్యక్రమంలో భాగంగా జియమ్మవలస తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. మండల కార్యదర్శి కె. సీతారాం ఆధ్వర్యాన జరిగిన ధర్నాలో పెద్దసంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. **సాలూరు రూరల్ :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా జరిగింది. ధర్నానుద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఎన్‌వై నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గేమ్మెల జానకి రావు, కోనేటి చినబాబు, తాడంగి గాసి, గెమ్మెల బోడమ్మ, సూకురు గంగయ్య, సిద్ధ సాయిబాబా, గెమ్మెల సూరయ్య, పట్టణ కమిటీ సభ్యులు శంకర్రావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **సీతంపేట:** సిపిఎం ఆధ్వర్యంలో స్తానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. మండల కార్యదర్శి ఎ.భాస్కరరావు తహశీల్దార్‌కు సమస్యలపై వినతిని అందజేశారు. కార్యక్రమంలో జె.శ్రీరాములు బి. సాయి కె.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **పాచిపెంట :** సమరభేరి కార్యక్రమంలో భాగంగా సిపిఎం మండల నాయకులు సూక్రు అప్పలస్వామి, దీసరి వసంతరావు, జర్నీ రామయ్య, మంచాల శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్, ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. **పాలకొండ రూరల్:** సమరభేరి కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ కన్వీనర్ డి.రమణారావు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.రాము, డి.దుర్గారావు, ఎ.లక్ష్మణరావు, ఎస్.మజ్జయ్య, ఎ.ఒరియా, వి.చెంప, ఎస్.భానుసుందర్, ఎం.వీరంనాయుడు, బి.శివ, సిహెచ్.సంజీవి, పి.వేణు, రామరాజు, ఆదియ్య, ముఖలింగం పాల్గొన్నారు.

పార్వతీపురంలో వినతిని అందజేస్తున్న నాయకులు

సాలూరులో తహశీల్దార్ కార్యాలయం వద్ద వినతిని అందజేస్తున్న నాయకులు

నాగావళి నదిలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న గిరిజనులు

ఆంధ్రా వద్దు.. ఒడిశా ముద్దు

ప్లకార్డులతో నదిలో రెబ్బ గిరిజనులు నిరసన

ప్రజాశక్తి - కొమరాడ

గిరిజనుల ప్రాణాలు కాపాడలేని ఆంధ్ర రాష్ట్రం తమకు వద్దు అని ఒరిస్సా రాష్ట్రమే ముద్దు అని రెబ్బ గిరిజన గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆంధ్ర వద్దు ఒడిస్సా ముద్దు అనే ప్లే కార్డులతో నాగావళి నదిలో గ్రామస్తులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెబ్బ గ్రామస్తులు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా రాకపోకలు చేసేందుకు తమకు ఎటువంటి సదుపాయాలూ లేకపోవడం దురదృష్టకరమన్నారు. పక్కనే ఉన్న ఒడిస్సా రాష్ట్రం రోజురోజుకీ అభివృద్ధి జరుగుతుందని ఎపి మాత్రం అభివృద్ధి జరగడం లేదని వాపోయారు. సరిహద్దు ప్రాంతంలో ఉండడమే తాము చేసిన పాపమా అని ప్రశ్నించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. తమ ప్రాణాలు అంటే ప్రభుత్వానికి, పాలకులకు, అధికారులకు లెక్క లేదా అని ప్రశ్నించారు. కనీసం ప్రమాదకర ప్రయోగాలు చేస్తున్న అనేక దారుణ ఘటనలు జరుగుతున్నా ఏ ఒక ప్రజాప్రతినిధి కానీ అధికారులు కానీ వచ్చి తమను పరామర్శించే పరిస్థితి కూడా లేదన్నారు. కనీసం గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సదుపాయం కూడా లేకపోవడంతో నరకయాతన పడుతున్నామన్నారు. మరోవైపు నాగావళి నదిపై వర్షాకాలంలో ప్రయాణాలు సాగించాలంటే బిక్కుబిక్కుమంటూ రావలసిన దయనీయ పరిస్థితి ఎదురవుతోందన్నారు. తక్షణమే రోడ్డు వంతెన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఒదించారు. గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న గిరిజనులకు సిపిఎం పార్టీ ఎప్పుడూ మద్దతు తెలుపుతుందని రాష్ట్ర నాయకులు మర్రాపు సూర్యనారాయణ, నాయకులు కొల్లి సాంబమూర్తి గిరిజనులకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

30 వరకు రాష్ట్రీయ పోషణ మాహ్

ప్రజాశక్తి - పార్వతీపురం

రాష్ట్రీయ పోషణ మాహ్ ఈనెల 30వరకు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ఆయన ప్రారంభించారు. "సుపోషిత్ భారత్, సాక్షర భారత్, సశక్త భారత్" శీర్షికన రాష్ట్రీయ పోషణ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిశువులకు తల్లి పాలు, అదనపు ఆహారం అందించడం, పౌష్టికాహారం పెంపొందించడం, రక్తహీనత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. పౌష్టికాహారం తయారీ, చిరు ధాన్యాలు వినియోగం, ఉపయోగాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. రక్త హీనత పరిస్థితులు తెలుసుకొనేందుకు చిన్నారులకు, గర్భిణీలకు, పునరుత్పత్తి దశలో ఉన్న మహిళల వివరాలు తెలుసుకొనుటకు మురికివాడలు, ఇతర ప్రాంతాల్లో శిబిరాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెసి ఆర్.గోవిందరావు, ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, డిఆర్ఒ జె.వెంకటరావు, డిఎంహెచ్ఒ బి.జగన్నాథరావు, ఐసిడిఎస్ పిడి కె.విజయగౌరి, డ్వామా పీడీ కె.రామచంద్ర రావు, డిఇఒ ఎన్.ప్రేమ కుమార్ పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్ డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో జీవగెడ్డలపై సాగు నీటి ప్రాజెక్టులు, మినీ రిజర్వాయర్లు, చెక్ డాములు లేవన్నారు. గతంలో అక్కడక్కడ నిర్మించిన చెక్ డ్యాములు పూర్తిగా శిథిలమయ్యావని తెలిపారు. దీంతో గిరిజన రైతులు ఏటా వర్షాధారం పైనే ఆధారపడి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది అనుకున్నంత స్థాయిలో వర్షపాతం లేదన్నారు. జూలై నెల చివరిలో, ఆగస్టు మొదటి వారంలో కురిసిన వర్షాలతోనే రైతులు వరి నాట్లు వేశారని తెలిపారు. మండలంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో వరి నాట్లు పడలేదన్నారు. గత 15 రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో వేసిన వరి నాట్లు కూడా పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అరకొర భూమిలో కూడా రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు అందిస్తున్న సంపూర్ణమైన వ్యవసాయ రంగానికి ప్రభుత్వం సహకారం అందించడం లేదన్నారు. సకాలంలో సరైన వర్షాలు కురవకపోవడంతో గిరిజనలు కొండపోడు వ్యవసాయంలో కందులు, రాగులు, జొన్నలు, జోడి ఇతర పంటల కూడా వర్షాలు లేక పండడం లేదన్నారు. దీంతో కరువు ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం గుర్తించి కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కోశాధికారి మండంగి రమణ, నాయకులు ఎం సన్యాసిరావు, పువ్వల మోహన్ రావు, బిడ్డిక శంకర్ రావు, సుబ్బారావు, పాండు తదితరులు ఉన్నారు.

వినతుల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - పార్వతీపురం

జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులంతా ప్రతి సోమవారం జరిగే జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. శాఖల వారీగా వచ్చిన వినతులను సత్వరం పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావులతో కలిసి ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక వ్యక్తిగత అంశాలపై 90 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అన్నిశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీతంపేట: ఐటిడిఎ స్పందనకు 48 వినతలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో సోమవారం ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండవానిగొరకు చెందిన భాస్కరరావు మేకలు లోను ఇప్పించాలని కోరారు. సవరపాడు చెందిన సరస్వతి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో వాలంటరీ భాషా వాలంటరీ పోస్ట్ ఇప్పించాలని కోరారు. చింతల గూడ చెందిన గౌవరయ్య సవరభాష వాలంటరీ పోస్ట్ ఇప్పించాలని కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో ఐటిడిఎ అన్నివిభాగాల అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమానికి విశేష స్పందన

పార్వతీపురంరూరల్ : స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిర్వహించిన స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా ఎస్పీ నేరుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాధితుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకొని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 12 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి బి.నాగేశ్వరరావు, ఎస్‌బి సిఐ సిహెచ్. లక్ష్మణరావు, డిసిఆర్‌బి సిఐ ఎన్‌వి ప్రభాకరరావు, ఎస్ఐ పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి విక్రాంత్‌పాటిల్

గిరిశిఖర గ్రామాల్లో గజరాజుల సంచారం

ప్రజాశక్తి - కురుపాం

మండలంలో జరడ పంచాయతీలోని గిరిశిఖర గ్రామాల్లో మంగళవారం ఏనుగుల గుంపు సంచరించింది. గిరిజనులు సాగు చేస్తున్న కొండచీపుర్లు, అరటి, పసుపు తదితర అటవీ ఉత్పత్తులను, తాగునీటి పైపులు, ట్యాంకులను ధ్వంసం చేస్తున్నాయి. ఇంతవరకు ప్రశాంతంగా ఉన్న గిరి శిఖర గ్రామాల్లో ఏనుగులు సంచరించడంతో ఏ క్షణాన ఏం జరుగుతుందో అని గిరిజనులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తెల్లవారితే కొండ ప్రాంతంలో పనిచేసుకుంటూ అటవీ ఫలసాయాలను ఏరుకుంటూ జీవనం సాగిస్తుంటామని, ఏనుగుల సంచారంతో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే భయమేస్తోందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీరఘట్టం: ఏనుగుల గుంపును జూకు తరలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కొమరాడ మండలం అర్తం జంక్షన్లో హరి ఏనుగు సోమవారం ప్రధాన రహదారిపై రాయగడ నుండి వస్తున్న ఓ ప్రైవేట్ బస్సు ముందుబాగాన అద్దం పగల కొట్టి హల్‌చల్ చేసిందన్నారు. జరగరాని ప్రమాదం జరిగి ఉంటే దీనికి బాధ్యులు ఎవరని అధికారులను ప్రశ్నించారు. మన్యం జిల్లాలో ఏనుగులు సంచారం కారణంగా వందలాది ఎకరాలు పంట నాశనం అవుతున్న కనీసం పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయనగరం జిల్లా వంగర మండలం తలగం గ్రామం నుండి వీరఘట్టం మండలంలోని కిమ్మి నడుకూరు గ్రామాల్లో ఏనుగుల గుంపు తిష్ట వేయడంతో అప్పట్లో పంట నష్టాలను పరిశీలించేందుకు స్థానిక ఎమ్మెల్యే వి కళావతి, ఎమ్మెల్సీ పి విక్రాంత్‌లు వచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన పంటకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి మరిచారన్నారు. ఇప్పటికైనా పాలకుల స్పందించి ఏనుగులను జూకు తరలించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమ కార్యక్రమం చేపడతాయని ఆయన హెచ్చరించారు.

వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

పిల్లల వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన పిల్లల వ్యాధులపై వైద్యాధికారులు, నర్సులకు 4డి వ్యాధులు, చికిత్స, రిఫరల్, శస్త్ర చికిత్సలు మొదలైన విషయాలపై 3 రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక ఐటిడిఎ గిరిమిత్ర మందిరంలో సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు సరైన అవగాహన లేక అశ్రద్ధ చేసే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. పుట్టినప్పటి నుండి కనీసం ఐదేళ్ల వయస్సు వరకు పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం వల్ల జీవితంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశాలు తక్కువగా ఉంటాయని అన్నారు. వైద్య సిబ్బంది సామాజిక సేవలో భాగంగా ఆరోగ్యవంతమైన జిల్లాగా రూపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పిల్లల నిపుణులు డాక్టర్ ఎల్.భరత్ చంద్ర పిల్లల ఆరోగ్యం - సంరక్షణపై వివరించారు. కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్ట్ అధికారి డా. ధవళ భాస్కరరావు, ఎఫ్డిపి ప్రోగ్రాం అధికారి డా.ఎమ్.వినోద్, ఎపిడియాలజిస్ట్ డా.ఎమ్ నవీన్, ఎస్.ఓ,, డెమో తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉపాధ్యాయుడు ఎక్కడ గౌరవింపబడతాడో ఆ సమాజం బాగున్నట్లని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహన్‌రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ప్రపంచం, దేశం, రాష్ట్రాల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దుకుంటుంది. అందులో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయుడు గౌరవింపబడలేదంటే సమాజాన్ని దూషించాల్సిన అవసరం లేదు. ఉపాధ్యాయుడు గౌరవింపబడాలంటే మంచి బోధన, ప్రవర్తన, నైతిక విలువలు కలిగి సమాజానికి దగ్గరగా ఉండాలి. అలాగే ప్రభుత్వం, సమాజం కూడా బాధ్యత వహించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఉపాధ్యాయుడ్ని ఉద్యోగిగా మాత్రమే చూస్తుంది. ప్రైవేటీకరణ నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, వేతనాలను తగ్గించడం సమాజం దగ్గర కించపరిచేలా చేయడం ప్రభుత్వ చర్యలు పరోక్షంగా ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ పేదలకు అందించే ఉచిత విద్య నుంచి తప్పుకునే ధోరణి కనిపిస్తుంది. దీనివల్ల ఉపాధ్యాయులకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదు. ఈ సందర్భంగా బోధనపై ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన నాణ్యమైన విద్యలో పూర్తిగా విఫలం అవుతుంది. నాణ్యమైన విద్య అందకపోవడం వల్ల సమాజం అంత వేగంగా అభివృద్ధి చెందడం లేదు. కావున ఈ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగానైనా ఉపాధ్యాయులంతా ప్రతిన భూని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని ఆశిద్దాం.

యుటిఎఫ్ ఆధ్వర్యాన నేడు నిరసన

కలెక్టరేట్ : ఉపాధ్యాయ దినోత్సవం రోజున కూడా టీచర్లకు జీతాలు చెల్లించకపోవడాన్ని, బదిలీల అనంతరం 1000 మందికి అక్రమ బదిలీలు జరపడాన్ని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం స్థానిక డిఇఒ కార్యాలయం వద్ద ఆందోళన చేయనున్నట్టు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, ఎస్.మురళీమోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పనులు పూర్తి చేయాలి : పిఒ

ప్రజాశక్తి - సీతంపేట

గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఎ పిఒ కల్పనకుమారి అన్నారు. సోమవారం సీతంపేట, వీరఘట్టం మండలాల పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఒలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. తాగునీటికి సంబంధించిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన పనుల బిల్లులను వెంటనే అప్ లోడ్ చేయాలన్నారు. ఈనెలాఖరుకు 80 శాతం పనులు పూర్తి కావాలని నిర్దేశించారు. కార్యక్రమంలో సీతంపేట, వీరఘట్టం ఎంపిడిఒలు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ డిఇలు, ఎఇలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్వతీపురం "సి" కన్వెన్షన్‌లో మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవం ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఎఐ శాంతారావు అరెస్టు

ప్రజాశక్తి- మక్కువ

ట్రాన్స్‌కో ఎఇగా పనిచేస్తున్న శాంతారావును సాలూరు సిఐ ఎస్. ధనుంజయరావు సోమవారం సాయంత్రం అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇటీవల ఎసిబి ట్రాప్ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్న ఎఇ అదే సమయంలో విధులు నిర్వహిస్తున్న ఎసిబి సిఐ శ్రీనివాసరావును ఢీ కొట్టినట్లు ఫిర్యాదులో సిఐ పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. బొబ్బిలి మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరుస్తామన్నారు.

రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ

కురుపాం : కృషి విజ్ఞాన కేంద్రం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం. సురేష్ కుమార్ అన్నారు. సోమవారం కెవికెలో రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో కెవికె ఎంతో అభివృద్ధి చెందిందని సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పుత్తూరు, కర్ణాటక నుండి అధిక దిగుబడినిచ్చే 4వేల కొబ్బరి మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో జీడి మామిడి మొక్కలను పంపిణీ చేస్తారని ఇవన్నీ రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టిఎస్ఎస్‌కె పాత్రో, కెవికె శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

బియ్యాలవలస ఉప సర్పంచ్‌గా భారతి

కురుపాం : మండలంలోని బియ్యాలవలస ఉపసర్పంచ్ తోయక తిరుపతిరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడి ఎన్నికి జరిగింది. ప్రజలందరూ అతను భార్య టి. భారతిని వార్డు మెంబర్‌గా ఎన్నుకొని ఉప సర్పంచ్‌గా ఆమెను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, వైసిపి గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.అనురాధ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాతుమూరు వైస్‌సర్పంచ్‌గా గంగమ్మ

పాచిపెంట: మండలంలోని మాతమూరు పంచాయతీ ఉప సర్పంచ్‌గా దళాయి గంగమ్మ ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక సర్పంచ్ నేతృత్వంలో వైసిపి బలపర్చిన గంగమ్మను వైస్ సర్పంచ్ గా వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన దళాయి గంగమ్మను స్థానిక సర్పంచ్ బోను ఉషారాణి, స్థానిక ఎంపిటిసీ రొంగళి మోహన రవళి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలు నాయుడు, ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపిపి కోరిపల్లి రవీంద్రనాథ్, స్థానిక సర్పంచ్ ప్రతినిధి బోను ధనుంజయ్, తదితరులు అభినందనలు తెలిపారు.

రహదారి సౌకర్యం కల్పించాలి

కురుపాం: మండలంలోని తిత్తిరి పంచాయతీ తులసి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఎంపిడిఒ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం ధర్నా చేశారు. అనంతరం ఎంపిడిఒ వివి శివరామపుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎంపిడిఒ మాట్లాడుతూ ఐటిడిఎ పిఒకు లెటర్ పెట్టి రహదారి నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తోట జీవన్, గురుగుబిల్లి సహదేవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ. 80 లక్షలతో అభివృద్ధి పనులు

గుమ్మలక్ష్మీపురం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎల్విన్ పేట పంచాయతీలో అభివృద్ధి పనుల కోసం కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి రూ. 80 లక్షలు మంజూరు చేసినట్టు సర్పంచ్ రామస్వామితులు నైతన్న ప్రవంతి తెలిపారు. ఇందులో భాగంగా ఎల్విన్ పేట రామాలయం వీధిలో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి జెడ్‌పిటిసి మండంగి రాధికతో కలిసి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ప్రజలకు అవసరమైన చోట అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ జి గిరిబాబు, సచివాలయ కన్వీనర్ కంచర్ల సూర్య ప్రకాష్ ఉన్నారు.

ఆవు దొంగతనంపై ఫిర్యాదు

పార్వతీపురం రూరల్: మండలంలోని బాలగొడ గ్రామంలో మువ్వల తిరుపతిరావు అనే రైతుకు చెందిన ఆవును కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి, చంపి దాని చర్మాన్ని ఊర్వెని చెరువులో వేయడంపై సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదయింది. దోషులపై విచారణ జరిపి వారిని అదుపులో తీసుకోకపోతే గ్రామంలో పాడి కొరకు పశువులను మరి పెంచలేమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ అధ్యాపకుడిగా పైల శంకరరావు

పాలకొండ రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు, ప్రిన్సిపల్ పైల శంకర్రావుకు ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. శంకర్రావు గతంలో బాలికల జూనియర్ కళాశాల, వీరఘట్టం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించారు. అలాగే పదేళ్లుగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా బాధ్యతలు నిర్వహించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికవ్వడం పట్ల కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. శంకరరావును జిల్లా వృత్తి విద్య అధికారి అభినందించారు.

గర్భిణులకు నిత్యావసరాలు పంపిణీ

బలిజిపేట: మండలంలోని మూడో నెంబర్ అంగన్వాడి కేంద్రం పరిధిలో వెంగాపురం గ్రామంలో సోమవారం ఎంపిటిసి గుల్లిపల్లి మురళి చేతుల మీదుగా గర్భిణులు, బాలింతలకు 13 గుడ్లు, పాలు బియ్యం, నూనె అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు గులిపల్లి రాంబాబు, యమల కుమార్, మురళి, కార్యకర్త యామల మరియమ్మ, అంగనవాడ్ అయా పెంకి సంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిపై గోతులు పూడ్చివేత

సీతానగరం: స్థానిక సువర్ణముఖి నదిపై ఉన్న బ్రిడ్జిపై గోతులు ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ తరుణంలో ఎస్సై నీలకంఠం కలుగు చేసుకుని బ్రిడ్జిపై ఉన్న గోతులను పూడ్చే పనిని తన సిబ్బందితో సోమవారం చేపట్టారు. దీంతో వాహనదారులు, ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

వీరఘట్టం: మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.భువనకృతి రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు సోమవారం తెలిపారు. ఈనెల 2న శ్రీకాకుళం జిల్లాలోని సానివాడలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ కేటగిరి సెలక్షన్లో సత్తా కనపర్చడంతో రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. భువన కృతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావుతో పాటు సర్పంచ్ సిహెచ్ మధుసూదనరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ అల్లు శ్రీనివాసరావు, వ్యాయమ ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

నేరాలు ఘోరాలు

విజిలెన్స్ దాడులు

పాలకొండ: మండలంలోని అట్టలి గ్రామంలో అక్రమంగా కొద్దిరోజులుగా కొండను తవ్వుతున్నట్లు ఇటీవలే ప్రజాశక్తిలో వార్త ప్రచురితం కావడంతో దానిపై విజిలెన్స్ అధికారులు సోమవారం మెరుపుదాడులు చేపట్టారు. అక్కడున్న రెండు ట్రాక్టర్లతో పాటు ఒక జెసిబిని పట్టుకుని సీజ్ చేసి స్టేషన్‌కు అప్పగించారు.

మహిళ ఆత్మహత్య

పాలకొండ: పట్టణంలో గారమ్మకాలనీలో సోమవారం కె.అనూష(21) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. ఆరు నెలల క్రితం బూర్జ మండలం దేవీపురం గ్రామానికి చెందిన వ్యక్తితో ఈమెకు వివాహమైంది. భర్త లక్ష్మణరావు తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నారు. అయితే కొద్దిరోజుల క్రితం ఆషాడం కావడంతో కన్నవారింటికి వచ్చింది. మరో రెండు రోజుల్లో ఇక్కడ నుంచి వెళ్లాల్సి ఉండగా ఈ దారుణం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో ఉరివేసుకుంది. ఎస్ఐ శివప్రసాద్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారాతో రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

పార్వతీపురంరూరల్: 320 లీటర్ల సారాతో రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఇబి టాస్క్ ఫోర్స్ సిఐ సతీష్ అన్నారు. మండలంలోని అడ్డూరివలసలో నిర్వహించిన దాడుల్లో ఒడిశా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల నుంచి ద్విచక్ర వాహనాలు, సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడని, మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని అన్నారు.

ఎవరికి లాభం?

- నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ భూమి ప్రైవేట్‌కు
- నిరు పేదలకు నీడ కరువు
- ఇళ్ల స్థలం ఇంద్రాణి పరిశ్రమకు కట్టబెడుతున్న అధికారులు

ప్రజాశక్తి - గరుగుబిల్లి

రెవెన్యూ శాఖ అసందర్భ నిర్ణయంతో మండలంలోని నాగూరు గ్రామస్తులకు నీడకరువైంది. ఇళ్ల స్థలాల నిమిత్తం కేటాయించిన స్థలాన్ని పరిశ్రమకు కేటాయించొద్దని నాగూరు గ్రామస్తులు అధికారులను ఆశ్రయించిన ఫలితం శూన్యం. గతంలో ఇళ్ల స్థలాలకు కేటాయించిన దాదాపు 5 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఇ పిడిపి పథకం కింద ఇంద్రాణి క్లస్టర్ రైస్ మిల్ అసోసియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున కామన్ ఫెసిలిటీ నిర్మాణానికి కేటాయించినట్లు అధికారులు చెప్పడంతో పంచాయతీ పెద్దలు ఉన్నతాధికారులను ఆశ్రయించారు. ఈ ఇండస్ట్రీ నిర్మాణం నిమిత్తం గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తమపై ఒత్తిడి చేస్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. సర్వేనెంబర్ 102/1లో గల భూమి నిరుపయోగంగా, ఉందని ఎవరు ధ్రువీకరించారో తమకు తెలియదని ఈ విషయంపై గ్రామపంచాయతీ తరపున అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సర్పంచ్ శిరీషతో పాటు పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ భూమి గ్రామంలోని పేదల ఇళ్ల స్థలంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల భవనాలు నిర్మించుకొనేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ భూమి తప్ప గ్రామంలో ఎక్కడా ప్రభుతం భూమి లేనందున, దీన్ని ఇండస్ట్రీకి కేటాయించొద్దని అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ భూమిని నిరుపేదలైన వారికి భవిష్యత్తులో ఇళ్ల స్థలాలకు కేటాయించేందుకు పంచాయతీ తీర్మానించిందని, అయితే ప్రస్తుతం ఇదే స్థలాన్ని కామన్ ఫెసిలిటీ నిర్మాణానికి కేటాయించేందుకు గ్రామపంచాయతీ తీర్మానం ఇవ్వాలని అధికారులు చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో 2500 జనాభా, అలాగే 1650 పైగా ఓటర్లు ఉన్నారని, భవిష్యత్‌లో జనాభా పెరిగే అవకాశం ఉన్నందున భవితరాలకు గుర్చి ఆలోచన చేయాలని కోరుతున్నారు. గ్రామంలో దాదాపు 40 రజక కుటుంబాలున్నాయని, రజకులు దోభీఖానాలను నిర్మించుకునేందుకు కొంత స్థలం కేటాయించేందుకు ఇప్పటికే గ్రామసభలో ప్రజల సమక్షంలో ఏకగ్రీవ తీర్మానించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఆర్‌డిఒలను ఆశ్రయిస్తామన్నారు.

ఒకప్పుడు కాలేజీ కోసం

ప్రభుత్వ జూనియర్ కాలేజీ కోసం ఈ స్థలం ఒకప్పుడు కేటయించారు. అయితే మండలానికి కాలేజీ మంజూరు కాకపోవడంతో ఇటీవల ఇక్కడ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే రెవెన్యూ అధికారులు ఇప్పుడు పరిశ్రమ ఏర్పాటుకు కేటాయించారు.

నాకు తెలియదు

నాగూరు పంచాయతీ భూములకు సంబంధించిన నాకంటే ముందు ఉన్న అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇప్పుడు అనుమతులు వచ్చాయి. అందుకే పంచాయతీని తీర్మానం అడుగుతున్నాం. ఈ భూములకు సంబంధించి అన్ని రకాల అనుమతులు ఉన్నా పంచాయతీ అనుమతి లేకపోవడం వల్ల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌ను పంచాయతీ అనుమతుల కోసం పంపించాం. దీనిలో పెద్ద విషయం ఏముంది?

జివి జనార్దన్, తహశీల్దార్.

ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమి ఇదే..

అధికార దుర్వినియోగం

రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు పంచాయతీ సర్పంచ్ గానీ, ఇతర వార్డు మెంబర్లకు గాని అలాగే గ్రామ ప్రజలకు గానీ ఎలాంటి నోటీసులు మంజూరు చేయకుండా ఈ స్థలాన్ని పరిశ్రమాభివృద్ధికి అప్పు జెప్పాలనుకోవడం అధికార దుర్వినియోగం. పంచాయతీ అనుమతులు లేకుండా సమయం మించి పోయిందని చెప్పి సంతకాలు పెడితే ఇండస్ట్రీకి స్థలం ఇవ్వటానికి సిద్ధమని ఆర్ఐ ర్ అనడం చాలా ఆశ్చర్యానికి గురిచేసింది.

కేతిరెడ్డి శిరీష, సర్పంచ్

డిఐఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- బలిజిపేట

అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సోమవారం తనిఖీ చేశారు. ఒపి నిర్వహణ, మందులు, వ్యాక్సిన్ నిల్వలు, ల్యాబ్, ప్రసూతిగది, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల అనారోగ్య సమస్యలను పూర్తిగా తెలుసుకొని తగు చికిత్స అందజేయాలన్నారు. ఫార్మసీలో మందులు, రికార్డులు ఆయన పరిశీలించి, సీజనల్ రోగాలకు అవసరమైన మందులతో పాటుగా, అత్యవసర మందులు, పాము కాటు, కుక్క కాటు చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలు తనిఖీ చేసి, ఐఎల్ఆర్ శీతోష్ణస్థితి నిర్వహణను పరిశీలించారు. ఇన్వర్టర్, బ్యాటరీ పని తీరును పరిశీలించారు. ప్రసూతి గదిని పరిశీలించి ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం ఆయన ఆసుపత్రికి వచ్చిన రోగులు, వార్డులో అడ్మిట్ అయిన రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు. సిబ్బంది సమయపాలన పాటించి, పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలు పురోగతి చెందేలా కృషి చేయాలన్నారు. అనంతరం పదమాయవలస గ్రామాన్ని సందర్శించి అక్కడ చిన్న పిల్లల్లో వ్యాధినిరోధక టీకాలు సకాలంలో వేయబడినవీ, లేనివీ గృహ సందర్శనలు చేసి పరిశీలించారు. డ్రాప్ ఔట్స్, లెఫ్ట్ ఔట్స్ పిల్లలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎమ్. శివగాయత్రి, ఇఒ నారాయణరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మలేరియాపై అప్రమత్తంగా కండి

సీతంపేట: మలేరియాపై అప్రమత్తంగా ఉండాలనిజోనల్ అధికారి శాంతి ప్రభ అన్నారు. సోమవారం మండలంలోని ధోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. మలేరియా రోగులు గురించి తెలుసుకున్నారు. గుజ్జి, మొగధార గ్రామాల్లో ఉన్న మలేరియా రోగుల పరిస్థితి, వైద్యం ఎలా అందుతుంది ఆరా తీశారు. స్ప్రేయింగ్ జరిగిందా లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతంపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. రోగుల పరిస్థితి, మలేరియా తగ్గు ముఖం పట్టిందా లేదా ఎన్ని కేసులు వస్తున్నాయి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. మలేరియా రోగులు గురించి పరిశీలించారు. మలేరియా రోగులకు దోమతెరలు సరఫరా చేయాలన్నారు. అనంతరం రోగులతో మాట్లాడారు. జెడ్ఎఒ వెంట ఎడి ప్రసాద్, ఎఎంఒ సూర్యనారాయణ, వైద్యాధికారి భాను ప్రతాప్, కన్సల్టెంట్ శ్రీకాంత్, ఇఒ తిరుపతిరావు, సభ్యులు అధికారి జె మోహనరావు, ఎంటిఎస్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

బలిజిపేట: వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డిఐఒ జగన్మోహన్‌రావు

రోడ్డు బాగు చేయాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి - సీతానగరం

మక్కువ - అజ్జాడ ఆర్ అండ్ బి రోడ్డు పరిధిలో గల పెదభోగిలి పంచాయతీ కేంద్రంలో గల బిటి రోడ్డు మరమ్మతు పనులు తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఎ.జోగారావు కలెక్టర్‌కు సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిని అందజేశారు. పెదభోగిలి రోడ్డు సమస్య పరిష్కారం కోరుతూ గత కొంత కాలంగా ఆర్ అండ్ బి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని, అందుకే కలెక్టర్ కార్యాలయంలో వినతిని అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. అధికారులు తక్షణం స్పందించి అత్యవసరంగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, లేకుంటే తానే రోడ్డుపై మోకాళ్ళపై బైఠాయించి నిరసన తెలుపుతానని హెచ్చరించారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ 48గంటల్లోపు సమస్యను పరిష్కరిస్తామని మామీ ఇచ్చారు. వినతిని అందజేసిన వారిలో జెడ్‌పిటిసి ఎం.బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, సీనియర్ నాయకులు ఆర్వీ, ఎంపీటీసీ బురిడి సూర్యనారాయణ, సురగాల కిరణ్, పిఎసిఎస్ చైర్మన్ సాకేటి కుర్మారావు, జెసిఎస్ కన్వీనర్ యు సురేష్, ఎస్ రమేష్, సర్పంచ్ బలగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు సహకరించండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

అపోహాలు వీడి సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక వార్డు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. సోమవారం పట్టణంలో కొత్తవలసలో ఉన్న పెద్ద వీధిలో స్థానిక ప్రజా ప్రతినిధులతో పర్యటించి ఆ వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దవీధి ప్రాంతంలో గతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం హామీలలో భాగంగా స్థానిక ప్రజల కోరిక మేరకు సిసి రోడ్డు మంజూరు చేశామన్నారు. నిర్మాణానికి సహితం ఇటీవల శంకుస్థాపన నిర్వహించి పనులు ప్రారంభించే సమయంలో కొంత మంది ప్రజలలో వారికి ఉన్న కొన్ని అపోహలు మూలంగా తమకి ప్రస్తుతం ఉన్న కొళాయిలు నీరు వస్తుందా రాదా తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అపోహలను తొలగించి ప్రభుత్వ నిబంధనలు మేరకే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రోడ్డుకి ఇరువైపులా కూడా ఇంటింటి కొలాయి పైపులను వేసి వాటి ద్వారా మంచినీరు అందించేందుకు రోడ్డుకి ఇరువైపులా కొంత స్థలం విడిచిపెడతామని స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధికి ప్రజలందరూ ముందుకు వచ్చి సహకరించాలని, ఎన్నో ఏళ్లుగా తమ ప్రాంత అభివృద్ధికి నోచుకోలేదని వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఏఎంసి డైరెక్టర్ గోగు గాయత్రి, జేసిఎస్ కన్వీనర్ గోర్లి మాధవరావు, కౌన్సిలర్ అర్ చిన్నం నాయుడు, స్థానిక నాయకులు, గృహ సారథులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రం పంపిణీ

పార్వతీపురం: సాలూరు పట్టణానికి చెందిన వై.సన్యాసమ్మకు వినికిడి యంత్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పంపిణీ చేశారు. గత వారం జగనన్నకు చెపుదాం కార్యక్రమంలో వినికిడి యంత్రాన్ని ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను సన్యాసమ్మ కోరారు. దీనిపై విభిన్న ప్రతిభావంతుల శాఖకు తక్షణం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతుల శాఖ చర్యలు చేపట్టి రూ.3,500 విలువ చేసే వినికిడి యంత్రాన్ని కొనుగోలు చేసింది. వారం రోజులు తిరగక ముందే వినికిడి యంత్రాన్ని అందజేశారు. వారం రోజుల్లోనే వినికిడి యంత్రాన్ని అందజేసినందుకు సన్యాసమ్మ సంతోషం వ్యక్తం చేసింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, విభిన్నప్రతిభావంతులు వయోవద్ధుల శాఖ సిబ్బంది పి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ప్రజాశక్తి- వీరఘట్టం

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు డి గౌరీ నాయుడు, ఆర్ ఆనందరావులు సోమవారం తెలిపారు. మండలంలోని నీలానగరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న జి.రవిప్రసాద్, బీటీవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ కేశవరావు, బొడ్లపాడు మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వి రాంబాబు, ఎం రాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వి దేవరాజు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు వారు తెలిపారు.

కొమరాడ: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుతో పాటు సెంట్రల్ ఫర్ టీచర్ అక్రిడేషన్ ఎగ్జామ్ విధానం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. ఈ అవార్డుకు మండలంలోని మార్కొండపుటికి చెందిన డోకల వెంకటనాయుడు ఎంపికైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆయన ప్రైమరీ విభాగంలో పార్వతీపురం మున్సిపాలిటీలోని ఠాగూర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. మండలానికి చెందిన ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ అవార్డు రావడం పట్ల మండల ప్రజలు, తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషిస్తున్నారు.

విజయ ఆస్పత్రికి గౌరవం

ప్రజాశక్తి- పాలకొండ

పట్టణంలో యాలం జంక్షన్ సమీపంలో ఉన్న శ్రీవిజయ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి అరుదైన గౌరవం దక్కిందని అర్థోఫిడిక్ వైద్యులు రాజేష్ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 200 సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశామని, అయితే ఇటీవలే వీరఘట్టం మండలం తెట్టంగి గ్రామానికి చెందిన కృష్ణవేణి అనే 78 సంవత్సరాల వృద్ధురాలు మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతూ తమ దగ్గరకు వచ్చిందని, రీప్లేస్‌మెంట్ సర్జరీ హెల్త్ రీయంబర్స్‌మెంట్ పథకం కింద సర్జరీ చేశామన్నారు. దీంతో ఆమె పూర్తిగా నడవ గలుగుతుందని చెప్పారు. పాలకొండలో ఇంత మంచి ఆస్పత్రి ఉండడం అరుదని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈయనతో పాటు వైద్య బృందం ఉన్నారు.

చర్యలు తీసుకోవాలి

బెలగాం: తనపై చేయి చేసుకున్న డేటా ఆపరేటర్ ఎస్.గణేష్‌పై చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని మక్కువ మండలం ఎర్రసామంతలవస ఏకలవ్య పాఠశాలలో కుక్‌గా పనిచేస్తున్న సీదరపు త్రినాథరావు ఐటిడిఎ పిఒకు సోమవారం వినతిని అందజేశారు. ఈ మేరకు త్రినాథరావు మాట్లాడుతూ తనకు రెండు నెలలుగా జీతంలో కోత విధించడంపై ప్రిన్సిపల్‌ను అడగ్గా, ఆ జీతాలు ఆన్లైన్ చేసే డేటా ఆపరేటర్‌ను ప్రిన్సిపల్ వివరణ అడిగిన నేపథ్యంలో తనపై పిర్యాదు చేస్తావా అని డేటా ఆపరేటర్ వంటగదిలోకి వచ్చి చెంపపై బలంగా కొట్టాడని పిఒ ముందు వాపోయాడు. తనపై దాడి చేసిన డేటా ఆపరేటర్ గణేష్‌పై చర్యలు తీసుకోవాలని, తనకు రక్షణ కల్పించాలని పిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే పార్వతీపురం మండలం డోకిశీల ఆశ్రమ పాఠశాలలో లెక్కలు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థులకు పాఠాలు సక్రమంగా బోధించకుండా బూతులు తిడుతున్నారని ఆ ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు గిరిజన సంఘాల నాయకులు పిఒకు ఫిర్యాదు చేశారు.

దబ్బగెడ్డలో గడపగడపకు

మక్కువ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏవైతే హామీలు ఇచ్చారో అంతకన్నా ఎక్కువ సేవలు అందించానని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. దబ్బగెడ్డ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందజేసిన పథకాలను వివరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించితే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామాల్లో పలు సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించి అధికారులను వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి మర్రి పారమ్మ, జెడ్‌పిటిసి శ్రీనివా సరావు, సర్పంచ్ సీదరపు లక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు మావుడి రంగు నాయుడు, ఎంపిడిఒ సూర్యనారాయణ, తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ పాల్గొన్నారు.

మోసగాడిని అరెస్టు చేయాలి

మక్కువ: ఆధార్ కార్డుల్లో వయస్సు మార్పులు చెయ్యడం, నకిలీ వికలాంగుల సర్టిఫికెట్‌లు చేసి ఫించన్లు ఇప్పిస్తానని అమాయకులను మోసం చేస్తున్న తూరుమామిడి గ్రామానికి చెందిన పిన్నింటి శ్రీనివాసరావును అరెస్ట్ చేయాలని తూరు మామిడి గ్రామస్తులు ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పిన్నింటి శ్రీనివాసరావు తమ గ్రామంలోనూ, మండలంలోనూ అమాయక ప్రజల వద్ద ఆధార్ కార్డుల్లో వయస్సులు మార్పు చేసి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయిస్తానని, నకిలీ వికలాంగుల సర్టిఫికెట్లు చేయించి వికలాంగుల ఫించన్లు ఇప్పిస్తానని వేల రూపాయిలు వసూలు చేస్తున్నారన్నారు. గ్రామంలో బొద్దాన తవుడు, బొద్దాన గంగ, చప్ప తిరుపతి రావులు ఒక్కొక్కరి వద్ద రూ. 6వేలు చొప్పున మొత్తం రూ. 18వేలు వసూళ్లు చేశారని ఆరోపించారు. బొద్దాన ఈశ్వరరావు మానసిక వికలాంగుడు అని నకిలీ వికలాంగుల సర్టిఫికెట్ సృష్టించి ఫించన్ మంజూరు చేశారన్నారు. ఒక్క తూరు మామిడే కాకుండా మక్కువ మండలం అంతా ఆధార్‌లు మార్పు చేయడం, నకిలీ వికలాంగుల సర్టిఫికెట్‌లు చేయించి ఒక సర్టిఫికెట్‌కు రూ.30 వేల వరకూ వసూళ్లు చేసి పెద్ద కుంభ కోణానికి పాల్పడుతున్నాడని అన్నారు. ఈయనతో పాటు మండలంలో మరి కొంత మంది ఇలాంటి కుంభకోణాలు చేస్తున్నారన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు చేసి పిన్నింటి శ్రీనివాసరావు పై చర్యలు తీసుకుని అతన్ని వెంటనే అరెస్ట్ చేసి మోసపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండాడలో భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి- సీతంపేట

టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం మండలంలోని కొండాడలో నిర్వహించారు. జయక్రిష్ణ మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయలు అందిస్తామని అన్నారు. తల్లికి వందనం పేరున ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. యువగలం పేరుతో డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉన్న వారికి నెలకి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సవరతోట మొఖలింగం, ఐటిడిపి హిమరక పవన్, యూనిట్ ఇంచార్జ్ బిడ్డిక ప్రవీణ్ సాయి, సవర చుక్కయ్య, సవర వెంకట రావు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

కురుపాం: మండలంలో గుజ్జువాయి పంచాయతీలో నేరేడుమానుగూడ గ్రామంలో సోమవారం సాయంత్రం టిడిపి మండల కన్వీనర్ కెవి కొండయ్య ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ మీడియా కోఆర్డినేటర్ సుఖేష్ చంద్ర పండ మానిఫెస్టోలు గూర్చి టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ సభ్యులు రంజిత్ కుమార్ నాయక్, యూనిట్ ఇంఛార్జిలు బిడ్డిక నాగేష్, బెహరా శ్రీను, బిడ్డిక భాస్కరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీతంపేట: ర్యాలీగా వెళుతున్న టిడిపి నాయకులు

ఉత్తమ డ్రాయింగ్ టీచర్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

జియమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న రుగడ శ్రీనివాసరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చిందని తెలిపారు. శ్రీనివాసరావు మొదటిసారిగా 2018లో జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. డ్రాయింగ్ వేయడం పట్ల విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడంలో ఎంతో మంది విద్యార్థులు డ్రాయింగ్‌లో నైపుణ్యత సాధించారని తెలిపారు. అలాగే విశాఖలో జరిగిన రాష్ట్రస్థాయి ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో కూడా ఇద్దరు యువకులు డ్రాయింగ్ వేసి ఉత్తమ ప్రతిభ కనబర్చడంలో శ్రీనివాసరావు కృషి ఎంతగానో ఉందని అధికారులు అభినందించారు. ఐటిడిఎ పరిధిలోని పలు ఆశ్రమ పాఠశాలలో శ్రీనివాసరావు గీసిన డ్రాయింగ్ చిత్రాలు పలువుర్ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆయన సేవలను గుర్తించిన అధికారులు టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం పట్ల తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన అన్నదానం

ప్రజాశక్తి - బెలగాం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన పట్టణంలోని వివేకనంద కాలనీకి చెందిన కళింగ వైశ్య సంఘం సభ్యులు వారణాసి వెంకటరమణ కుమారుడు సాయి ధనుష్ (నాని) ప్రథమ వర్థంతి సందర్భంగా రాయగడ రోడ్డు చివర ఉన్న లెపర్సీ కోలనీ వాసులకు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిరుపేదలకు, వృద్ధులకు, కొత్తవలస శివారున ఇతర రాష్ట్రాల నుండి వచ్చి గుడారాలు వేసుకొని ఉన్న వలస కార్మికులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కొత్తకోట లక్ష్మణరావు, సతీష్ చంద్ర, బోటు రామకష్ణ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

మంగళవారం 5-9-2023 విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలు 8 పేజీలు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
SRI SAI SARASWATHI
COACHING CENTER
Opp. Mutyalamma Temple, Kamakshi Nagar
Near Collector Office, Vizianagaram
Contact : 7659032186, 7569303075
B. Sankar,
M.Sc, B.Ed
Director

మార్గదర్శి... సర్వేపల్లి

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నాం. గొప్ప ఉపాధ్యాయుడిగా ప్రసిద్ధి చెందిన ఆయన పలు విశ్వవిద్యాలయాల్లో తత్వశాస్త్ర ఆచార్యులుగా పనిచేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వ్యవహరించారు. తరగతి గదిలో ఆయన బోధిస్తున్నప్పుడు ఆ తరగతి విద్యార్థులతోపాటు ఇతర తరగతుల విద్యార్థులు సైతం వచ్చి పాఠాలు వినేవారు. తర్వాత కాలంలో సోవియట్ యూనియన్లో భారత్ రాయబారిగా, రెండుసార్లు ఉప రాష్ట్రపతిగా, 1962-67లో రాష్ట్రపతిగా వ్యవహరించారు. ఉన్నత పదవులను అలంకరించినా ఉపాధ్యాయుడిగానే ఆయన ఎక్కువ ప్రసిద్ధి పొందారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని గురువులను గౌరవించుకుంటున్నాం. 'దేశాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నమ్మిన ఆయన గొప్ప తత్వవేత్త. భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తారని నమ్మిన మహనీయుడు. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలను పెంపొందించడంలో, వారిని భావిభారత పౌరులుగా తీర్చిదద్దడంలో కీలకంగా ఉన్న గురువులకు మన సమాజం ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులను సన్మానించుకోవడం మన కర్తవ్యం.

భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలకపాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులను మలిచేతీరు వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. దానిలో భాగమే సెప్టెంబర్ 5న జరుపుకొనే ఉపాధ్యాయ దినోత్సవం. (మిగతా..2లో)

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
తోటి ఉపాధ్యాయులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఎర్ర అప్పలనాయుడు
ప్రధానోపాధ్యాయులు
మరియు ఉపాధ్యాయులు, కెపిఎం హైస్కూల్
కొత్తవలస, పార్వతీపురం, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
జె.సి.రాజు H.M
M.A;M.A;M.Ed;B.L.I.Sc.M.Phil;.
ఛైర్మన్ : కారుణ్య ఫౌండేషన్,
జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్, విజయనగరం
ప్రధాన కార్యదర్శి : రోటరీ క్లబ్, బొబ్బిలి
కారుణ్య ఫౌండేషన్ - బొబ్బిలి, ఫోన్ : 9440762154

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
THE VISION
ENGLISH MEDIUM SCHOOL
Recg.by Govt. of AP
Step to the bright future...
ADMISSIONS ARE IN PROGRESS
Nursery to 10th Class
GANTYADA

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పూసపాటిరేగ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
గోవిందపురం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కుమిలి
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
రెల్లివలస
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కనిమెళ్ల
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పతివాడ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
వెంపడాం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కోనాడ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పసుపాం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
తిప్పలవలస
పూసపాటిరేగ మండలం, విజయనగరం జిల్లా

ఉత్తమ ఉపాధ్యాయిని సావిత్రీ బాయి

అది 1851వ సంవత్సరం. ఆరోజున పూనేలో బాలికల కోసం- కులాల ప్రసక్తిలేని ఓ పాఠశాల ప్రారంభమవుతోంది. తలపై ముసుగు ధరించిన ఓ యువతి ఆ బడిలో పాఠాలు చెప్పటానికి వడివడిగా నడిచివెళ్లోంది. ఆమెను చూసిన ఓ బ్రాహ్మణ స్త్రీ ఆగ్రహంతో 'ఏం చెయ్యబోతోందీవిడ! అసలిదేం పని? మన మతానికీ , ఆడజాతికీ కూడా కళంకం తెచ్చేపని' !అంటూ కేకలు పెట్టింది.

ఆమెతో ఉన్నవాళ్లందరూ ఆ యువతిమీద పేడ ముద్దలు విసిరారు.

ఆ యువతి - జ్యోతిబా భార్య సావిత్రీ బాయి - నిర్భయంగా అలాగే నడిచి వెళ్లింది. ఆమె ముందు మహోన్నతమైన ఓ లక్ష్యమున్నది. శతాబ్దాలుగా అజ్ఞానాంధకారంలో మగ్గుతున్న బాలికలకు -ముఖ్యంగా కిందికులాల బాలికలకు విజ్ఞానాన్ని పంచడమే ఆమె లక్ష్యం. భర్త ఇచ్చిన ప్రోత్సాహంతో ఆమె విద్యావంతురాలైంది. తన భార్య విద్యావంతురాలయ్యాక కేవలం తమ కుటుంబానికే ఆమె జ్ఞానం పరిమితం కారాదనీ, ప్రజలందరికీ విద్యనందించగల వ్యక్తిగా ఆమె రూపొందాలనీ ఆయన ఆశించాడు. ఆ ఆశను నెరవేర్చటమే ఇప్పుడామెముందున్న కర్తవ్యం. తన లక్ష్యసాధన కోసం ఎన్ని ఇబ్బందులనైనా ఎదిరించటానికి ఆమె సిద్ధంగా ఉంది. ఛాందసవాదుల దూషణలనూ, వేధింపులనూ నిర్భయంగా ఎదుర్కోవటానికి నిశ్చయించుకుంది.

సంఘటన బాగా ప్రాచుర్యం పొందింది. జనం దీన్ని రకరకాలుగా వర్ణించి చెప్పుకున్నారు. కొందరు మగవాళ్ల ఆమె వెంటబడి వేధిస్తూ రాళ్లతో కొట్టేవారు. ఈ ఇబ్బందిని చూసి ఆమె భర్త జ్యోతిరావు ఓ సలహా చెప్పాడు. బడికి వెళ్లేటప్పుడు పాత చీర కట్టుకుని వెళ్లి దుమ్మూ, మురికీ పడిన చీరను పాఠశాలలో మార్చుకుని మరోకటి కట్టుకుంటుండమనీ, మళ్లీ ఇంటికొచ్చేటప్పుడు అదే పాత చీర ధరించి రావచ్చనీ చెప్పాడాయన.

పశ్చిమ మహారాష్ట్రలోని నయాగావ్ అనే గ్రామంలోని ఓ రైతు కుటుంబంలో 1831లో జన్మించింది సావిత్రీ బాయి. ఆనాటి సంప్రదాయాల ప్రకారం తొమ్మిదో ఏటనే ఆమెకు జ్యోతిరావుతో వివాహమైంది. ఆనాటి నుండి జీవితాంతం వరకూ ఆమె ఆయనకు తోడునీడగా సాహచర్యం చేసింది. ఆయన ప్రోత్సాహంతోనే ఆమె విద్యావంతురాలైంది. ఆయన కుటుంబ సభ్యులు ఇందుకు అభ్యంతరం చెప్పడంతో ఆ భార్యా భర్త లిద్దరూ వేరుగా కాపురం పెట్టాల్సివచ్చింది. జ్యోతిరావు రచించిన మంగళాష్టకం అనే పెళ్లిపాట ఆమెను ఎంతగానో ఆకట్టుకుని ఉత్తేజపరిచింది. ఆపాట ఇలా సాగుతుంది.

వరుడు : భగవంతుని ఆనతి మేరకు ఇల్లు చక్కదిద్దుకో
అన్నిటికన్నా ఉన్నతమైనది ప్రజలందరి సత్యమేనని తెలుసుకో
నీ విద్యా విజ్ఞానాలను ప్రజలందరితో పంచుకో
ప్రేమతో నిను పెళ్లాడుతున్నా, ప్రతి అడుగున నీ తోడై ఉంటా
శుభమంగళ సావధానం

వధువు : నువ్వెంత మంచిదానవైనా, నన్నెంత గౌరవిస్తున్నా
స్త్రీ జాతినంతా బానిసలేనను వేదన నన్ను వదలకున్నది
స్వేచ్ఛా, సమతా, ఆత్మగౌరవం పొందాలన్నది మా తపన
మా హక్కులకండగ నిలబడతానని ప్రతిన బూనగలవా?
శుభమంగళ సావధానం

వరుడు : కులాల హద్దులు చెరిపేస్తూ
స్త్రీలందరి హక్కులకై నే పోరు సల్పుతా
మహిళందరూ నా అక్కచెల్లెళ్లు
నా హృదయం నీకే అంకితం ప్రియా,
నా బాధ్యత మరువను ఎన్నటికీ
శుభమంగళ సావధానం

పెద్దల ఆశీర్వాదాలు :
తల్లిదండ్రుల గౌరవంతో
మిత్రులందరికి ప్రేమాస్పదులై
వృద్ధుల, పిల్లల, అనాధలందరి అండదండగా నిలవండి
జ్ఞానామృతమును పంచండి
ఆనందంగా పూలబాటలో చేతులు కలిపి సాగండి
శుభమంగళ సావధానం

ఈపాటలో లాగానే సావిత్రీ బాయి జ్యోతిరావుతో కలిసి విద్యా వ్యాప్తికోసం ఉద్యమించింది. 1849లో ఆయన స్థాపించిన ఐదు పాఠశాలల నిర్వహణలో భాగం పంచుకున్నది. బాలికల

పాఠశాలను ప్రారంభించాలని తలపెట్టినపుడు అందులో ఉపాధ్యాయునిగా పనిచేసే అర్హత కోసం ఫాతిమాషేక్ అనే ఓ ముస్లిం యువతితో కలిసి ఉపాధ్యాయ శిక్షణ పొందింది సావిత్రి. ఆ బడిలో ఎన్నో కులాల బాలికలు కలిసి చదువుకున్నారు. వాళ్లలో ఒక దళిత బాలిక (మాతంగ కులానికి చెందినది) రాసిన (మిగతా.. 3లో)

(మొదటి పేజీ తరువాయి)

మార్గదర్శి.. సర్వేపల్లి

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నేడు. ఆయన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి. మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు సెప్టెంబర్ 5, 1888న రాధాకృష్ణన్ జన్మించారు. అతిసాధారణ బ్రాహ్మణ కుటుంబం. తండ్రి ఓ జమిందారు వద్ద చిన్న ఉద్యోగం. తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్లో 1893లో ప్రాథమిక విద్య ప్రారంభమైంది. చదువంటే ప్రాణంగా భావించిన రాధాకృష్ణన్ ఎన్ని కష్టాలు ఎదురైనా చదువు పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించలేదు. పేద కుటుంబం కావడం వల్ల విద్యాభ్యాసం చాలావరకు ఉపకార వేతనాలపైనే కొనసాగింది. ప్రాథమిక విద్య ముగియగానే తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ స్కూల్లో ఉన్నత విద్య కొనసాగింది. అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. 21 ఏళ్ల వయస్సులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వేదాంత శాఖలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన భారతీయ తత్వశాస్త్రాలపై ఎన్నో రచనలు చేశారు. ఆయా రచనలు ఎందరినో ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం వారు తమ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా నియమించారు. విద్యార్థులు ఆయన బోధనను ఎంతో శ్రద్ధతో వినేవారు. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. తమ అధ్యాపకునికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన విద్యార్థులు రైల్వేస్టేషన్ దాకా రాధాకృష్ణన్‌ను జట్కాబండిపై ఎక్కించుకొని స్వయంగా బండిని లాక్కొని వెళ్ళిన సంఘటన విద్యార్థులకు తమ గురువు రాధాకృష్ణన్‌పై గల ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుంది. కోల్‌కత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు 'భారతీయ తత్వశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించారు. ఇది అనేకమంది విదేశీ పండితుల ప్రశంసలు పొందింది. "మీరు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుంటే మీకు మరింత గొప్ప పేరొచ్చేది" అని ఒక మిత్రుడు అంటే, బదులుగా డాక్టర్ సర్వేపల్లి 'నేను ఆక్స్‌ఫర్డ్‌కు వెళితే అధ్యాపకుడిగానే వెళతాను, విద్యార్థిగా వెళ్లన'ని అన్నారు. అంతటి దేశభక్తి, స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల అంత గౌరవం, ఆత్మాభిమానం. అలా అన్న ఆరేళ్ల తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆహ్వానంపై తత్వశాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు వెళ్ళారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా దేశాలలో ఉపన్యాసాలిచ్చి మాతృదేశానికి పేరుతెచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా 1931 నుంచి 1936 వరకూ పనిచేశారు. 1939లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య కోరిక మేరకు బనారస్ హిందూ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా 1948 జనవరి వరకూ పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి యునెస్కో ప్రతినిధిగా 1952 వరకూ పనిచేశారు. 1952లో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతిగా, తర్వాత దేశ రెండో రాష్ట్రపతిగా 1962 నుంచి 1967 వరకూ పనిచేసి మంచి రాజనీతిజ్ఞుడిగా పేరుపొందారు.

1962లో కొందరు మిత్రులు డాక్టర్ సర్వేపల్లి పుట్టినరోజు జరపడానికి ఆయన దగ్గరకు వచ్చినపుడు ఆయన దానిని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా పుట్టిన రోజు వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను ఎంతో గర్విస్తాన'ని చెప్పి ఉపాధ్యాయ వృత్తిపట్ల తన ప్రేమను చాటారు. 1962 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా దేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 'గురుపూజోత్సవం' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం సంప్రదాయంగా మారింది.

భారతీయ తత్వశాస్త్రాన్ని ఆంగ్లంలో విదేశాలకు పరిచయం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. పుస్తకాలు కొనే ఖర్చు భరించలేక, ఉచితంగా లభించిన పుస్తకాలకు అనువుగా డిగ్రీలో తత్వ శాస్త్రాన్ని ఎంచుకొన్న ఆయన, అందులోనే అంతర్జాతీయ ఖ్యాతి పొందే రచనలు చేయడం విశేషం. కేవలం 20 ఏళ్ల వయసులో ఎంఎ డిగ్రీ కోసం ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసం "ది ఎథిక్స్ ఆఫ్ ద వేదాంత అండ్ ఇట్స్ మెటాఫిజికల్ ప్రిసపోజిషన్స్" పుస్తకంగా వెలువడింది. మైసూరు విశ్వవిద్యాలయంలో ఉండగా తొలిపుస్తకం 'ద ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్' రాశారు. దేశీయ, అంతర్జాతీయ పత్రికలలో ఎన్నో వ్యాసాలు రాశారు. ఉపనిషత్తులు, భగవద్గీత వంటి భారతీయ వేదాంత, తత్వగ్రంథాల సారాంశాన్ని ఆంగ్లంలో పరిచయం చేస్తూ రచనలు చేశారు. ఆయన రాసిన 'ద రీజన్ ఆఫ్ రెలీజియన్ ఇన్ కాంటెంపరరీ ఫిలాసఫీ', 'యాన్ ఐడియలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషద్స్', 'ఈస్టర్న్ రెలీజియన్ అండ్ వెస్టర్న్ థాట్స్', ' ద దమ్మపద', 'రికవరీ ఆఫ్ ఫైత్' పుస్తకాలు అంతర్జాతీయంగా పేరొందాయి.

మనదేశ అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న'తో సహా ప్రతిష్ఠాత్మకమైన నైట్‌హుడ్', 'ఆర్డర్ ఆఫ్ మెరిట్', 'జర్మన్ పీస్‌ప్రైజ్', 'టెంపుల్టన్ ప్రైజ్' వంటి అవార్డులు ఎన్నో అందుకున్నారు. బహుమతిగా వచ్చే సొమ్మును సైతం విద్యావ్యాప్తికే అందించడం విశేషం. అలా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో డాక్టర్ సర్వేపల్లి పేరిట ఉపకారవేతనాన్ని ఇప్పటికీ ఇస్తున్నారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు లభించే వేతనంలో కేవలం రూ.2500 మాత్రమే తీసుకొని మిగిలిన సొమ్మును ప్రధాని విపత్తు నిధికి విరాళమిచ్చేవారు. డాక్టర్ కె.ఎం.మున్షీతో కలిసి 'భారతీయ విద్యాభవన్'ను స్థాపించారు. మానవ జీవితంలో మంచిని పెంచాలని, ఉత్తమ సమాజాన్ని రూపొందించాలని, మతాన్ని సరిగా అర్థం చేసుకోవాలని బోధించారు. మానవుల్లో మమతానురాగాలను పెంచే దిశగా ప్రపంచం కృషిచేయాలన్నారు. అహింసా విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచ దేశాలలో శాంతిని పెంచవచ్చునన్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కీర్తి వైభవాలకు మరొక తార్కాణం అనన్యసామాన్యమైనది. అనితర సాధ్యమైనది. యావత్ ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞునికీ, ఏ మహామేధావికీ, ఏ తత్వవేత్తకూ, ఏ రాజనీతిజ్ఞునికీ దక్కని అరుదైన గౌరవం సర్వేపల్లికి దక్కింది. ప్రపంచ దేశాలలో ప్రసిద్ధి చెందిన 152 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించడం ఆయన ప్రజ్ఞాప్రతిభా విశేషాలకు ప్రతీకలు.

రాజ్యసభ అధ్యక్షులుగా డాక్టర్ సర్వేపల్లి సభను నిర్వహించిన తీరు రాజకీయ నాయకుల మన్ననలను పొందింది. సభామర్యాదలకు గానీ, అధ్యక్ష స్థాన గౌరవాలకు ఏమాత్రమూ భంగం వాటిల్లకుండా సభ్యుల కోపతాపాలకు, ఆవేశపూరిత ప్రవర్తనలకు అవకాశం కల్పించకుండా, హాస్యపు చెణుకులతో మృదువైన మందలింపులతో సభా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది 'పార్లమెంటేరియన్ల' ప్రశంసలు పొందారు. దేశాధ్యక్షునిగా తనదైన ముద్రవేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వ విధానాలను అతినిశితంగా, తీవ్రంగా విమర్శించడంలో వెనుకాడలేదు. పేరుకుపోతున్న అవినీతిని, జాతీయ వనరుల దుర్వినియోగాన్ని అభిశంసించారు. 1967 లో పదవీ విరమణచేసి శేష జీవితాన్ని మద్రాస్‌లో గడిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 1975 ఏప్రిల్ 17న తుదిశ్వాస విడిచారు.

విద్యా, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక క్షేత్రాలలో డాక్టర్ సర్వేపల్లి పోషించిన పాత్ర దేశానికే ఒక చుక్కాని వంటిది. మహా మనీషి, మహోన్నతుడు, మహామహోపాధ్యాయుని జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినంగా పరిగణించడం అత్యంత సమంజసం. అదే ఆయనకు వినమ్రంగా మనం అర్పించే నివాళి.

ఉపాధ్యాయుడు సమాజాన్ని అర్థం చేసుకోవాలి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు జాతిని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయలోకం సమాజాన్ని అర్థంచేసుకోవాలి. తదనుగుణంగా తను కూడా చైతన్యం పొందాలి. ఉపాధ్యాయుడంటే ఉత్త పాఠం చెప్పేవాడుకాదు. మార్పునకు అతడొక ప్రయోగశాల. సమాజ మార్పునకు ఉపాధ్యాయుడే కీలకం. అందుకే అతను వేసే ప్రతి అడుగు, ప్రతిచూపు, అతని ఆలోచనలధారలను సమాజం గమనిస్తూ ఉంటుంది. ఆచరించేందుకు ప్రయత్నం చేస్తుంది. ఆధిపత్య భావజాల సంస్కృతి హెచ్చుమీరిన ఈ రోజుల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల బాలలకు సమాజం పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలు ఉండేట్టు బోధన సాగాలి. మంచి పౌరులుగా ఎదిగేందుకు మనం కృషిచేయాలి. నేటి సామాజిక పరిస్థితులను గమనించి ఉపాధ్యాయ వృత్తిని ప్రేమతో ముంచి తీయకపోతే బదులే మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేవలం ఉద్యోగవృత్తి మీదనే ప్రేమకాదు పిల్లల మీద, తరగతి గదిమీద, పాఠశాల మీద అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలమీద ప్రేమ ఉండాలి. అలా లేకపోతే ఉపాధ్యాయుని ఉనికి కూడా భంగమే. బెత్తం పట్టుకోవడమంటే ఉపాధ్యాయుని అపజయానికి ప్రతీక. నేటి కాలంలో చదువుచెప్పటం అంటే ఒకపోరాపైకి మరొక పోరును ఎక్కించడంలాంటిది. మన సమాజం ఆర్థిక, సామాజిక అసమానత పొరలతో నిండిఉంది. చదువుంటేనే సమాజాన్ని చైతన్యపరిచేది. మారుతున్న కాలంతోపాటు ఉపాధ్యాయుడూ మారాలి. అసలు మారుతున్నకాలాన్ని, విధానాలను అంచనా వేయలేనివాడు భూత, భవిష్యత్ కాలాన్ని ఊహించలేడు. ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య అంగడి సరుకుగా మారిన నేటి తరుణంలో విద్యావ్యవస్థలో విచ్ఛిన్నకర ధోరణులు ప్రవేశించాయి.

పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. సరైన వసతులు కల్పించకుండా విద్యాప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరిగాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యాప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోతే టీచర్లను మొక్కబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉందని పాలకవర్గాలు గుర్తుంచుకోవాలి.

క్రమశిక్షణతో విద్యనందించడమే

ఉపాధ్యాయుల లక్ష్యంగా ఉండాలి

విజయనగరం డిఇఒ లింగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నాణ్యమైన, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యంగా ఉండాలని, అప్పుడే ఉపాధ్యాయుడు లక్ష్య సాధన దిశగా అడుగు వేస్తున్నట్లు అని జిల్లా విద్యా శాఖ అధికారి బి.లింగేశ్వర రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. విశేషాలు ఆయన మాటల్లోనే..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు. సమాజంలో ఏ వ్యక్తికీ లేని గౌరవం ఉపాధ్యాయుడికి ఉంటుంది. సమాజ మనుగడకు దిశ నిర్దేశం చేసే స్థాయి ఉపాధ్యాయుడికి ఉంది. ఈ దేశం ఎటువైపు వెళ్లాలో ఉపాధ్యాయుడు అందించే భావి భారత పౌరులు ద్వారా రుజువవుతుంది. దేశాన్ని, రాష్ట్రాలను పాలించే రాజకీయ నాయకులు, ప్రజలు ఆరోగ్యాలను కాపాడే వైద్యుడికి, చంద్రుడు వద్దకు వెళ్లే సాంకేతిక శాస్త్ర వేత్తలకు కూడా గురువు ఉపాధ్యాయుడే. గురువు స్థానం అనేది వర్ణించలేనిది. అటువంటి స్థానంలో ఉన్న ఉపాధ్యాయులపై మెరుగైన సమాజాన్ని అందించే బాధ్యత ఉంటుంది. ఉత్తమ పౌరులను, సామాజిక విలువలు, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తయారు చేసినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుంది. ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయుడు అడుగులు వేయాలని,మెరుగైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఉపాధ్యాయ దినోత్సవం అంటే మన బాధ్యత ను గుర్తుకు తెచ్చుకోవడం తో పాటు మన కర్తవ్యాలను గుర్తుకు తెచ్చుకోవడం. అటువంటి ఆరోగ్య కరమైన సమాజం కోసం, ఉత్తమ పౌరులను తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి. సర్వేపల్లి రాధాకృష్ణ పేరు గుర్తుకు తెచ్చుకోవడం అంటే సమాజంలో మన పాత్రను మనం గుర్తుకు తెచ్చుకోవడమే. విద్యలనగరమైన విజయనగరం జిల్లాను విద్యా రంగంలో, ఫలితాల్లో అగ్ర స్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరుతున్నాను.

ఉపాధ్యాయులను గౌరవించడం

విద్యార్థుల ప్రథమ కర్తవ్యం

పార్వతీపురం మన్యం డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్

విద్యార్థులకు చిన్నప్పటి నుంచి విద్యాబుద్ధులు నేర్పించి, రాయడం, చదవడం మొదలు పాటలతో పాటు జీవిత పాఠాలు నేర్చుకొనే వరకూ ప్రతి దశలోనూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే ఉపాధ్యాయులను గౌరవించడం విద్యార్థుల ప్రథమ కర్తవ్యమని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే....

ఉపాధ్యాయులు తమకున్న జ్ఞానాన్ని పేద, ధనిక, వర్ణ, వర్గ, కుల, మత బేధాలు లేకుండా విద్యార్థులందరికీ ఎటువంటి పక్షపాతం వహించకుండా అందరికీ సమాన దృష్టితో జ్ఞానాన్ని అందించే ఉపాధ్యాయులను తల్లిదండ్రులతో సమానంగా గౌరవించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య గల సంబంధం ఎంతో ఉన్నతంగా గౌరవించదగినది. పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులతో గడిపే సమయం కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో గడుపుతారు కనుక ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వకమైన వాతావరణంలో స్వచ్ఛమైన సంబంధం ఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఎంతో జ్ఞానాన్ని అందించి ప్రయోజకులుగా, బాధ్యత గల దేశ పౌరులుగా తీర్చిదిద్దడంలో అత్యున్నత పాత్ర పోషించిన ఉపాధ్యాయులను గౌరవించడం, వారి ఔనత్యాన్ని గుర్తించి వారితో స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలిగేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలి.

ఉపాధ్యాయులతో దేశాభివృద్ధి

చీపురుపల్లి బాలుర హైస్కూల్ హెచ్‌ఎం చంద్రశేఖర్‌కుమార్

ప్రజాశక్తి - గరివిడి

ప్రతి రంగంలోనూ అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, ఆ రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు గురువే ప్రధాన కీలకమని చీపురుపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.చంద్రశేఖర్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఒక శాస్త్రవేత్తను తయారు చేయాలన్నా, ఒక గొప్ప రాజకీయ నాయకుడు తయారు కావాలన్నా, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ఇంజనీర్ అవ్వాలన్నా, వ్యవసాయ శాస్త్రవేత్త కావాలన్నా వీటన్నింటికీ ప్రధాన కారకుడు గురువే. గురువు లేకపోతే దేశం అధోగతి పాలవుతుంది. గురువు లేని విద్య నిరుపయోగం. అందుకే ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లోనూ ఆయా గురువులను గౌరవించి, వారి పట్ల ప్రత్యేక కృతజ్ఞతా భావంతో మెలగాలి.

శతశాతం ఫలితాలకు కృషి

ప్రధానోపాధ్యాయులు సిమ్మన్న దొర

ప్రజాశక్తి - పార్వతీపురం

మండలంలోని రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఫలితాలకు కృషి చేస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు కె.సిమ్మన్నదొర తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

మా ఆశ్రమ పాఠశాలలో 173 మంది విద్యార్థులు చదువుతున్నారు. 2022-23లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు 26మంది రాయగా, వీరింతా ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎం.ధోని 517 మార్కులతో ప్రథమ స్థానం, మెల్లక అయోధ్య 481 మార్కులతో ద్వితీస్తానం సాధించారు. 2023- 24 సంవత్సరం 24మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో పాఠ్యాంశ బోధనలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. వీరికి స్టడీ అవర్స్, ప్రత్యేక తరగతులతో బోధనలు అందిస్తూ, వారాంతరపు పరీక్షలు, అసైన్మెంట్స్ చేయిస్తూన్నాం. ప్రస్తుతం మా హైస్కూల్లో టీచింగ్ సంబంధించి పదిమంది ఉపాధ్యాయులతో సంపూర్ణంగా ఉండి బోధనలు అందిస్తున్నాం. ఉపాధ్యాయ దినోత్సవ స్ఫూర్తితో అంకితభావంతో విద్యార్థులకు బోధలను అందించిన నాడు సమాజానికి మేలు జరుగుతుందని భావిస్తున్నాం.

అల్లరి పిల్లలు..! అయినా క్లాసంతా నిశ్శబ్దం..!!

బల్లల మీద డప్పుల చప్పుళ్లు, పిల్లికూతలు, ఈలలు, లేటెస్ట్ సినిమాలోని ప్రేమగీతం, అయ్యో మేష్టారూ అని సానుభూతికే... అది చేపల మార్కెట్ కాదు, నాలుగు రోడ్ల కూడలి కాదు, మధ్యలో రీలు తెగిపోతే గందరగోళంగా ఉన్న సినిమా హాలు కాదు. కాలేజీలో క్లాసు రూము.హిస్టరీ లెక్చరరు ఏ క్షణాన అయినా హిస్టీరియాలోకి వెళ్ళిపోయే స్థితిలో ఉన్నాడు. కన్నీళ్లు ఆపుకుంటున్నట్టు కనిపిస్తున్నాడు. హృదయ విదారకమైన దృశ్యం. ఆయన అసమర్థుడుగా జమకట్టబడేంత మంచివాడు. ఆ మెతకతనమే ఆయనకు ప్రాణాంతకంగా తయారైంది. అప్పుడప్పుడు హుషారుగా మాట్లాడి నవ్వించగలడు. కాని పాఠం చెబుతున్నప్పుడు బిగుసుకుపోతాడు. విషయం బోధిస్తున్నట్లు కాక బట్టీపట్టింది అప్పచెబుతున్నట్లు చెబుతాడు. అదే క్లాసు రూములో తరువాత పీరియడ్‌లో ఇంగ్లీషు లెక్చరరు షేక్స్పియరు చెబుతున్నాడు. క్లాసంతా చీమ చిటుక్కుమంటే చెవులు బద్దలయేంత నిశ్శబ్దంగా ఉంది. అల్లరి కుర్రాళ్లని పేరు పడిన వాళ్లు, హాజరు వేయించుకుని మాయమైపోయే విద్యార్థులు కూడా కదలకుండా కూర్చుని చెవులు రిక్కించి వింటున్నారు. ఆసక్తిలేని వాళ్ళకి కూడా పాఠం అర్థమై పోతోంది. ఆయన పాఠం చెబుతుంటే షేక్స్పియరు గురించే కాదు, ఛాసర్ నుంచి షెల్లీదాకా, కీట్స్ నుంచి యీట్స్ దాకా ఎందరి గురించో ఎన్ని విషయాలో తెలిసిపోతున్నట్లు ఉంటోంది. పాఠం సరిగా చెప్పలేని మేష్టర్ల క్లాసులో విద్యార్థులు గోల చేసారని, బాగా చెప్పే మేష్టరు క్లాసులో నిశ్శబ్దంగా ఉంటారని, తప్పంతా ఉపాధ్యాయులలోనే ఉందని అనేవారు పై ఉదాహరణలు చెబుతారు. కానీ ఉపాధ్యాయులలో కొందరు పాఠాలు బాగా చెప్పలేని కారణం చేత విద్యార్థులు చేసే హద్దు మీరిన అల్లరిని సమర్థించటానికి వీలులేదు. విద్యార్థుల్లో కుర్రతనపు ఉత్సాహం పొంగిపొర్లు తున్నంత మాత్రాన విశృంఖలంగా ప్రవర్తించవలసిన పనిలేదు. కొన్ని రాజకీయ పక్షాలు తమ ప్రయోజనం కోసం విద్యార్థులను వాడుకున్నంత మాత్రాన క్రమశిక్షణ లోపించవలసిన అవసరం లేదు. బడిలో అలజడి చినికిచినికి జడివాన అవుతోంది. ఏవిధంగా చూసినా విద్యార్థుల ప్రవర్తన ఆందోళనకరంగా ఉంది. దీనికి ఒక కారణం నేటి విద్యావిధానంలోని లోపమే అని అనుభవజ్ఞులు కొందరు చెబుతున్నారు. హైస్కూళ్ల కంటే కాలేజీలలో క్రమశిక్షణ లోపం ఎక్కువగా ఉంటోంది. కాలేజీ చదువులొచ్చి పిల్లల్ని చెడగొడుతున్నాయనేది ఒక సామెతగా వాడుకలోకి వచ్చింది. కాలేజీలోకి రాగానే విద్యార్థి మొనగాడైపోతున్నాడు, హైస్కూలులో కంటే వ్యక్తి స్వేచ్ఛ ఎక్కువవుతోంది. ఉపాధ్యాయునితో సమాన ఫాయాలో మాట్లాడటం నేర్చుకుంటున్నాడు. కాలేజీలో ఎందుకు చదువుతున్నాడో, చదివిన చదువు తరువాత జీవితంలో ఎలా పనికి వస్తుందో, చదువైన తరువాత ఉద్యోగం వస్తుందో రాదో, వస్తే ఏ ఉద్యోగం వస్తుందో అతనికి తెలియదు. ఇంగ్లీషు కవులు వ్రాసినవి, తెలుగు కవులు వ్రాసినవి క్షుణ్ణంగా యూరప్‌లో ఏ యుద్ధం ఎప్పుడు జరిగిందో తెలుసుకోవటం ఇవన్నీ ఏ నోట్సు చదివో ముక్కున పెట్టుకుని పరీక్షల్లో వ్రాయటం. ఇదంతా తనకు ముందు ముందు ఎందుకు ఉపయోగపడుతుందో అతని ఊహకు అందని విషయం. అందుచేత చదివే చదువు మీద అతనికి సహజంగా ఆసక్తి వుండదు. ఏదో కాలక్షేపానికి కాలేజీలో చదవటం జరుగుతోంది. మహా అయితే ఈ చదువే మళ్లీ ఇతరులకు అప్పజెప్పే బడిపంతులు ఉద్యోగమో, నూరు రూపాయలు గుమాస్తా ఉద్యోగమో సంపాదించుకోటానికి పనికొస్తుందేమో, చదవకపోతేనేం? అల్లరి చేస్తేనేం, బుద్ధిగా ఉంటేనేం? చదువు అయిందని పించుకోవటమేగా కావలసింది? అందుకే ఈ విద్యా విధానాన్ని పూర్తిగా సంస్కరించక తప్పదని కొందరు పెద్దలు సూచిస్తున్నారు. బ్రిటీషు పరిపాలన అవసరాలకు దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ విద్యా పద్ధతి స్వతంత్ర భారత వ్యవస్థకు పనికిరాదని అంటున్నారు. భారతదేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటానికి ఉద్యుక్తమవుతోంది. సాంకేతిక విద్య సర్వతోముఖంగా అభివృద్ధి అయితేగాని పారిశ్రామికాభివృద్ధి సాధ్యపడదు. కనుక సాంకేతిక విద్యను పెంపొందించాలి. వృత్తి విద్యలను ప్రోత్సహించాలి. విద్యను బహుముఖాలుగా ప్రత్యేకించి శిక్షణ ఇవ్వాలి. కళలు, రాజకీయాలు, చరిత్ర, ఆర్థిక సూత్రాలు ఇలా సిద్ధాంత స్థాయిలో ఉండిపోతున్న విద్యను జీవితానికి ఉపయోగకరంగా దిద్దుకోవాలి. చదివే చదువు తన అభివృద్ధికి, జీవితానికి, దేశానికి ఒక ప్రయోజనం చేకూర్చగలదనే నమ్మకం కుదిరినప్పుడే విద్యార్థికి ఆ చదువు మీద గౌరవం కలుగుతుంది. ఆ గౌరవం కలిగినప్పుడు క్రమశిక్షణ బాధ్యత గత ప్రవర్తన వాటంతట అవే వస్తాయి. ఈ చదువులన్నీ వానాకాలపు చదువులనే నిరసనభావం పోగొట్టగలిగిన చదువే విద్యార్థికి క్రమశిక్షణ ఇస్తుంది. దేశాభివృద్ధికి సహాయకారి అవుతుంది.

ఉత్తమ ఉపాధ్యాయిని సావిత్రీ బాయి

(2వ పేజీ తరువాయి)

ఒక వ్యాసం ఎంతో ప్రసిద్ధి పొందింది. చదువు ప్రాముఖ్యతను గురించి తనకు కలిగిన అవగాహనను ఆ బాలిక ఇలా రాసింది:

"సజీవంగా సమాధుల్లో మగ్గుతున్న వాళ్లం మేము. అక్షరం మాకు నిషిద్ధం. భగవంతుడు మా మొరనాలకించి బ్రిటీష్ వారిని పాలకులుగా పంపాడు. ఇప్పుడు మమ్మల్నెవరూ సాధించి, బాధించలేరు. ఉరితీసి చంపటానికీ, ప్రాణాలతో పాతిపెట్టడానికి సాహసించరు. మాముందు తరాలక్కూడా భవిష్యత్తుపై భరోసా ఉన్నదిప్పుడు. మేమిప్పుడు ఒంటినిండా బట్ట కట్టగలుగుతున్నాం. స్వేచ్ఛగా అర్థవంతంగా జీవిస్తున్నాం. ఆంక్షలూ, నిషేధాలు తొలగిపోయి బజారులు, ఉద్యానవనాలు మాకు తలుపులు తెరిచాయి."

సావిత్రీబాయి, జ్యోతిరావులు విద్యారంగాభివృద్ధికి చేసిన కృషిని గుర్తించిన ప్రభుత్వం 1852లో వాళ్లిద్దరినీ సన్మానించింది. సావిత్రీబాయి ఎంతో ధైర్యసాహసాలతో సామాజిక విప్లవోద్యమాలలో పాల్గొన్నది. అంటరాని తనానికి వ్యతిరేకంగా 1868లో ఉద్యమం నడిపింది. భర్త మరణానంతరం సత్యశోధక సమాజానికి అధ్యాపకురాలిగా ఎంతో సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించింది. అనాథ స్త్రీలు, శిశువులకు సంరక్షణ కోసం శరణాలయాన్ని స్థాపించి నిర్వహించింది. ఓ బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన పిల్లవాడిని దత్తపుత్రుడుగా స్వీకరించింది. ఆ పిల్లాడిని యశ్వంత్ అనే పేరుతో పెంచి పెద్దచేసి కన్న బిడ్డ కన్నా మిన్నగా ప్రేమించింది.

సామాజిక సేవలో పాల్గొంటూనే అంతిమశ్వాస విడిచింది సావిత్రీ బాయి. 1890లలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం ఆమె వైద్య శిబిరాలను నిర్వహించింది. అంత దుర్భరమైన పరిస్థితుల్లో కూడా రోజుకు రెండు వేల మంది పిల్లలకు ఆమె భోజన వసతులను సమకూర్చిందట. చివరికి 1897, మార్చి 10వ తేదీన వ్యాధిసోకిన ఓ పిల్లాడికి సేవ చేస్తుండగా ఆమెక్కూడా వ్యాధిసోకి మరణించటం అతి విషాదకర సంఘటన.

ప్రజలు ఆమెను క్రాంతి జ్యోతి- సావిత్రీ బాయి అని పిలుచుకుంటున్నారంటే, ఆ పిలుపులో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వేలమూరి రామలక్ష్మి
విశ్రాంతి ఉపాధ్యాయులు,
విజయనగరం జిల్లా

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎస్.ఎస్.ఆర్.ఆచార్యులు
ప్రధానోపాధ్యాయులు

మరియు ఉపాధ్యాయ బృందం - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గర్భాం, మెరకముడిదాం మండలం,

---

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎం.యశోదన రావు
జిల్లా బిసి సంక్షేమాధికారి,
విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

GEETHANJALI High School
Kothagraharam,
Vizianagaram,
Cell: 8074091993

GEETHANJALI English Medium School
Near Gurudwara,
K.L.Puram, Vizianagaram,
Cell: 8142044933

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వి.ఎస్.ఎస్.సిహెచ్.బాబు
ప్రధానోపాధ్యాయులు

మరియు ఉపాధ్యాయ బృందం - మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల, పెదమంత్రిపేట, మెరకముడిదాం మండలం,

---

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

స్కూల్ కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులు

డి.విజయ కుమార్
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఎం.ఆర్.నగర్, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



జి.ఎస్.కాంతారావు
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అలుగోలు, నెల్లిమర్ల మండలం, విజయనగరం జిల్లా

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సత్య రామ డిగ్రీ కాలేజీ
చీపురుపల్లి, సెల్ : 7989870704

శ్రీనివాస జూనియర్ కాలేజీ
చీపురుపల్లి, సెల్ : 9440384603

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎస్.త్రినాధరావు
ప్రధానోపాధ్యాయులు

ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
జిన్నాం, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టీచర్స్ డే శుభాకాంక్షలు

PEN SCHOOL
PREPARES THE CHILD FOR THE SUCCESS

తెంటు కాశీ నాయుడు
M.Sc., (P.hd)
ఛైర్మన్

మరడాన రమాదేవి
M.Sc., B.Ed.,(P.hd)
ప్రిన్సిపాల్

పెరుమాళి - డి.గదబవలస రోడ్,
పెరుమాళి, తెర్లాం, సెల్ : 9121372145,
7730094919, 8247643222

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఐ.గౌరి
ప్రధానోపాధ్యాయురాలు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పెదబొండపల్లి, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సిహెచ్.రమేష్ కుమార్
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల
పురిటిపెంట, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వి.అప్పారావు
ప్రధానోపాధ్యాయులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
వల్లాపురం, గుర్ల మండలం
మరియు ఉపాధ్యాయ బృందం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధ్యక్షులు,
ప్రధాన కార్యదర్శి,
కార్యదర్శివర్గ సభ్యులు,
జిల్లా కమిటీ సభ్యులు

UTF జిల్లా శాఖ
పార్వతీపురం మన్యం జిల్లా

శ్రీ చైతన్య
ఇంగ్లీషు మీడియం పాఠశాల
యాజమాన్యానికి
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పాఠశాల అధ్యాపకుల బృందం
లక్కవరపుకోట, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఆర్.విజయ్‌కుమార్
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
మెట్టపల్లి, చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

జెంజేటి రామారావు
ప్రిన్సిపాల్
అధ్యాపకులు మరియు సిబ్బంది - ప్రభుత్వ జూనియర్ కళాశాల
పార్వతీపురం

విద్యార్థినీ విద్యార్థులకు నిరంతరం విద్యాభ్యాసం అందిస్తూ
వారి పురోభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ఉపాధ్యాయ
సోదర సోదరీమణులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

PRTU విజయనగరం జిల్లా శాఖ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఎం.శ్రీదేవి, MA, B.Ed
ప్రధానోపాధ్యాయురాలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పెరిమాళి, తెర్లాం మండలం, విజయనగరం జిల్లా

అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

వి.శ్రీధర్
LFL ప్రధానోపాధ్యాయులు,
మరియు ఉపాధ్యాయుల, సిబ్బంది
ఎంపిపి స్కూల్,
చిన గుడబ, గరుగుబిల్లి మండలం

ఉపాధ్యాయ మిత్రులకు,
తోటి ఉపాధ్యాయులకు,
శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు

ఎం.శ్రీరాములు
ప్రధానోపాధ్యాయులు
జె.సుబ్రమణ్యం, SGT
పి.శ్రీనివాసరావు, SGT
జి.రామినాయుడు, SGT
బి.గౌరీశ్వరమ్మ, SGT
మరియు
ఉపాధ్యాయులు, సిబ్బంది
ఎం.పి.పి స్కూల్
బాలగుడబ, పార్వతీపురం

అధికారులకు,
ప్రజాప్రతినిధులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

బి.ఉమామహేశ్వరి
స్కూల్ అసిస్టెంట్
మరియు ఉపాధ్యాయ బృందం
జిల్లా పరిషత్ హైస్కూల్,
రేగిడి ఆమదాలవలస, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సిహెచ్.కృష్ణారావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
లోగిశ, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు



ఎం.జి.విజయలక్ష్మి
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
లక్కిడాం, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బందలుప్పి, పార్వతీపురం మన్యం జిల్లా
జి.శ్రీనివాసరావు
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

జి.సంజీవరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
కలవచర్ల, గుర్ల మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు

కె.శిమ్మన్నదొర
ప్రధానోపాధ్యాయులు
సిహెచ్.నర్సింహులు
డిప్యూటీ వార్డెన్
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది -
గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర (ఉన్నత) పాఠశాల
రావికోన, పార్వతీపురం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

ప్రధానోపాధ్యాయులు గౌరీ

ప్రజాశక్తి - పార్వతీపురం

మండలంలోని పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు 5 గురు ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించి మండలంలో ప్రభంజనం సృష్టించారని ప్రధానోపాధ్యాయులు ఐ. గౌరీ తెలిపారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆమె మాటల్లోనే..

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలు విద్యార్థులలో చదువుకునేందుకు ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నాయి. 2022-2023 సంవత్సరం టెన్త్ పబ్లిక్ పరీక్షలలో యం భూదేవి 564, జి భార్గవి 562, వి ప్రశాంత్ 562, జీ తినీష్ 562, బి తరుణ్ కుమార్ 559 అత్యధిక మార్కులను సాధించి ట్రిబుల్ ఐటీకి అర్హత సాధించారు. వీరితో పాటు మరో నలుగురు విద్యార్థులు 500కు పైబడి మార్కులను సాధించి, మా హై స్కూల్‌కి మన్యం జిల్లాలో మంచి పేరును తీసుకొచ్చారు. 2023-2024లో 360 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరులో 69 మంది టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్నారు. జెవికె ద్వారా విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్, నోటు బుక్కులు, బెల్టు, షూష్, సాక్సులు, బ్యాగు అందించాం. అత్యున్నత సాంకేతిక ఐఎఫ్‌పి ద్వారా ప్రతి తరగతికి ఇంటర్నెట్ విద్యాబోధనలు చేస్తున్నాం. మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు స్మార్ట్ టీవీ ద్వారా బోధనలు అందిస్తున్నాం. నాడు నేడు ద్వారా హై స్కూల్ సుందరీకరణతో పాటు సంపూర్ణ తరగతి గదులు ఏర్పడ్డాయి. ఆర్ఒ ప్లాంట్ ద్వారా మినరల్ వాటర్, జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతిరోజు శుభ్రమైన బలవర్ధకమైన మధ్యాహ్న భోజనం, చిక్కీలు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నాం. పూర్తి వసతులతో కూడుకున్న సైన్స్ ప్రయోగశాలతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. గ్రంథాలయం, విశాలమైన ఆటస్థలం కలిగి ఉండడం వల్ల విద్యార్థులలో మానసిక వికాసం కలుగుతుంది. అర్హత కలిగిన ఉపాధ్యాయులు సంపూర్ణంగా ఉన్నాయి. నా పర్యవేక్షణలో విద్యా బోధనలు అందించడంలో తోటి ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందుతున్నాయని అందుకు సంతోషిస్తున్నాం.

పేద విద్యార్థుల ఆశాజ్యోతి జిజె కాలేజీ

ప్రిన్సిపల్ జె.రామారావు



ప్రజాశక్తి - పార్వతీపురం

ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్యను పేద విద్యార్థులకు అందించే ఆశాజ్యోతిగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధనలు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ జంజేటి రామారావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులతో పాటు వృత్తి విద్యా కోర్సులు ఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలకే అవకాశం ఉండడం ద్వారా ప్రతి పేద విద్యార్థికి మంచి అవకాశం. మా కాలేజీలో ఈ ఏడాది 899 మంది విద్యార్థులు ప్రథమ, ద్వితీయ ఇంటర్లో విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వం జీరో డ్రాప్ అవుట్ లక్ష్యంగా ప్రకటించినప్పటి నుండి దానికి అనుగుణంగా 2024 సంవత్సరం వరకు ఒక్క డ్రాప్ అవుట్ లేకుండా పనిచేయడం జరుగుతుంది. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి గ్రేడ్లను విభజించి, వెనకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక బోధనలు అందిస్తున్నాం. తరగతి గదులు, మరుగుదొడ్లు, మంచినీటితో సహా మౌలిక సౌకర్యాలు కళాశాలలో విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కళాశాల నుండి ఎంతో మంది విద్యార్థులు ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు, డాక్టర్లుగా తీర్చిదిద్దబడే బోధనలు అందించడం చాలా సంతోషాన్ని ఇస్తుంది. ఒకప్పుడు అధ్యాపకులు అంటే విద్యార్థుల్లో ఒక ప్రత్యేకమైన ఆకర్షణ, గౌరవం ఉండేది, కానీ నేటి జనరేషన్‌లో అది కొరవడడం కొంత బాధాకరం. అయినప్పటికీ, చదువుపై అవగాహన పెరగడం, విద్యార్థినీ విద్యార్థులు సరి సమానంగా కళాశాల విద్యతో పాటు ఉన్నత చదువులు చదవడం ఒక మంచి పరిణామం. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డులు, ఉపాధ్యాయులు చేసే ఆదర్శమైన కృషిని ప్రభుత్వ అధికారులే గుర్తించి అవార్డులు ఇచ్చి ప్రశంసించడం ఉపాధ్యాయుల్లో సేవా భావం పెరిగేందుకు మంచి అవకాశం ఉంటుంది.

సాంకేతిక విద్యాబోధనలో కెపిఎం

ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు

ప్రజాశక్తి - పార్వతీపురం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంకేతిక ఆధారిత విద్యా బోధనలో ముందడుగు వేస్తుందని పార్వతీపురం మున్సిపల్ కెపిఎం హైస్కూల్ అని ప్రధానోపాధ్యాయులు ఎర్ర అప్పలనాయుడు అన్నారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే..

తమ స్కూల్‌కు సాంకేతిక ఆధారిత విద్యా బోధన పరికరాలు 25 మంజూరు కాగా ఇప్పటికే 15వాడకంలో ఉన్నాయన్నారు. వీటి వల్ల విద్యార్థులకు ప్రపంచంలో విద్యాబోధనలపై విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. 2022-23 సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 79శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 600 మార్కులకు గానూ 582 మార్కులను ఇద్దరి విద్యార్థులు, 581 ఒకరు సాధించగా 500 పైబడి మార్కులను సాధించిన వారు 40మంది ఉన్నారు. వీరిలో 8మంది ట్రిబుల్ ఐటికి, ఎన్ఎంఎంఎస్‌కు 12మంది ఎంపికై జిల్లాలోనే గుర్తింపు పొందడం సంతోషాన్ని ఇచ్చింది. 8వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ పొందే ప్రతిభా పరీక్షలకు 30మంది హాజరు కాగా, 18 మంది ప్రతిభా పరీక్షల్లో ఉత్తీర్ణులై అర్హత సాధించడం ఆనందించాం. ఈ ఏడాది 814 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ హైస్కూల్లో విద్యాబోధనలందిస్తున్నాం. ఇందులో 174మంది టెన్త్ క్లాస్ విద్యార్థులు ఉన్నారు. వీరిని గ్రేడ్లుగా విభజించి వెనుకబడ్డ విద్యార్థులకు ప్రత్యేక బోధనలు అందిస్తున్నాం. వారాంతపు పరీక్షలు, అసైన్మెంట్లు జరిపించడమే కాకుండా స్పెషల్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నాం. తమ సహచర ఉపాధ్యాయుల సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ అంకితభావంతో విద్యాబోధనలు నిర్వహించడం ఉపాధ్యాయ దినోత్సవానికి స్ఫూర్తిని ఇస్తుంది.

అంకిత భావంతో పనిచేస్తే మంచి గుర్తింపు

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్

ప్రజాశక్తి - పార్వతీపురం

బందలుప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యా బోధనల ద్వారా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ అన్నారు. నేడు ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని విశేషాలు ఆయన మాటల్లోనే..

2022 -2023 సంవత్సరం టెన్త్ పబ్లిక్ పరీక్షలకు 92 మంది హాజరు కాగా 86 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో రెడ్డి శరత్ కుమార్ 575 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించారు. 500 మార్కులు పైబడి సాధించిన వారు 24 మంది కాగా వీరిలో ఈ ఏడాది రెడ్డి శరత్ కుమార్, సిహెచ్ యోజిత, కర్రి రమ్య, పోలా హేమంత్, వి. సరళ మొత్తం ఐదు మంది విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ చదివేందుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. 2021-2022లో కూడా ముగ్గురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ ఏడాది 340 మంది విద్యార్థులకు 10వ తరగతి విద్యార్థులు 81 మంది ఉన్నారు. సకాలంలో సిలబస్ పూర్తిచేసే ప్రణాళికలను రూపొందించుకున్నాం. స్టడీ అవర్స్, వారం వారం పరీక్షలను నిర్వహించి, అసైన్మెంట్స్‌ను విద్యార్థులతో రాయిస్తున్నాం. సాంకేతిక ఆధారిత విద్య బోధనల ద్వారా కార్పొరేట్ విద్యా బోధనల అనుభవాన్ని కూడా తెలియజేస్తున్నాం. విద్యా బోధనలో విద్యార్థులను గ్రేడ్లుగా విభజించి వెనకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యాబోధనలను అందిస్తున్నాం. 16 మంది ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల నలుగురు, ఉపాధ్యాయేతర సిబ్బంది నలుగురు, ఆయాలు ఇద్దరూ పనిచేస్తున్నారు. విద్యార్థులకు మౌలిక సౌకర్యాలను అందించడంలో కొంతమంది దాతలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి. రామచంద్రరావు రూ.30వేలు, తాళ్ల బురిడి గ్రామానికి చెందిన బేతా బానోజి కుటుంబ సభ్యులు రూ.24,500లు, స్థానిక నాయకులు నల్ల నారాయణరావు రూ.5వేలు విరాళాలు ఇచ్చారు. వీరితోపాటు వివిధ పూర్వ విద్యార్థులు సహాయం సహకారాలు అందిస్తున్నారు. స్కూల్ అభివృద్ధికై దాతలను కలుస్తున్నాం. అదనపు తరగతి గదులు నిర్మాణం మధ్యస్థంలో ఉన్నాయి. అవి పూర్తయితే తరగతులు నిర్వహించేందుకు సంపూర్ణంగా ఉంటుంది. ఉపాధ్యాయులు అంకితభావంతో బోధనలు చేయడంలోనే ఉపాధ్యాయ దినోత్సవానికి స్ఫూర్తిని ఇస్తుందని ఆయన వెల్లడించారు.

ప్రణాళిక బద్ధ బోధనతో ఉత్తమ ఫలితాలు

ప్రధానోపాధ్యాయులు గోవిందరెడ్డి

ప్రజాశక్తి- పార్వతీపురం టౌన్

ప్రణాళిక బద్ధ బోధనల ద్వారానే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని డిఆర్డి విఎంఎంపిఎల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బసవ గోవిందరెడ్డి అన్నారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యాంశాల బోధనలు సకాలంలో పూర్తి చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 2022-2023 సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించి, 600 మార్కులకు గాను 579, 558, 555, 551 అత్యధిక మార్కులను నలుగురు సాధించడమే కాకుండా 500కు పైబడిన వారు 15 మంది ఉన్నారు. ఈ ఏడాది 404 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 10వ తరగతి పరీక్షలకు 150 మంది విద్యార్థులు సిద్ధమవుతున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట స్టడీ అవర్స్ పెడుతున్నాం. వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ వెనుకబడ్డ విద్యార్థులకు ఇంపార్టెంట్ ప్రశ్నలకు జవాబులను ఎంపిక చేసుకుని వారికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఉండేందుకు నిరంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడు తున్నాం. సాంకేతిక ఆధారిత విద్యాబోధనలతో పాటు 9వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ల్యాబ్ టాప్‌లను ఉపయోగించుకోవడం విద్యార్థులలో విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటునం దిస్తుంది. నాడు నేడు పేజ్ -2లో అదనపు తరగతి గదులు ఆరు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. ఉపాధ్యాయలలో తెలుగు పండిట్ ఒకరు, పిఇటి ఒకరు కాళీ ఉండగా నాన్ టీచింగ్ సిబ్బంది కొరతతో కొంత ఇబ్బందులు ఉన్నాయి. ఉపాధ్యాయులు మాతో సహకరించి అంకితభావంతో విద్యార్థులకు బోధనలు అందించడం మంచి ఫలితాలను సాధిస్తున్నామని ఆయన తెలిపారు.

విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలకు గుర్తింపు

వెలగవలస హైస్కూల్ హెచ్ఎం ధనుంజయరాజు

ప్రజాశక్తి-తెర్లాం

విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను పెంపొందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా తనకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కినట్లు వెలగవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు జెబి ధనుంజయరాజు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే...

పాచిపెంట మండలం కొత్తవలసలో 2012 నుంచి 2017 వరకు, అలజంగిలో 2017 నుంచి 2023 వరకు విధులు నిర్వర్తించాను. ప్రస్తుతం వెలగవలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నాను. ఏ పాఠశాలలో పనిచేసినా పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పేద విద్యార్థులకు నా వంతు సాయం అందిస్తున్నాను. పాచిపెంట మండలం కొత్తవలస ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు గ్రామపెద్దల సహకారంతో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలగా మార్చడానికి కృషి చేశాను. ఎస్‌సి విద్యార్థులను ఆర్థికంగా చేయూతనిచ్చి ఉన్నత స్థితిలోకి తీసుకువెళ్లడంలో ప్రయత్నించాను. పూర్వ విద్యార్థి ఎడ్డి గోవిందతో కంప్యూటర్ రూమ్‌ను పాఠశాలలో ఏర్పాటు చేయించడం ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేశాను. ఇలా అనేకమైన కార్యక్రమాలు చేపట్టినందుకు రాష్ట్ర స్థాయి అవార్డు లభించడం సంతోషంగా ఉంది.

వృత్తి విద్యాబోధన...ప్రవృత్తి సామాజిక సేవ

ప్రజాశక్తి -బొబ్బిలి రూరల్

అతడు ఓఉపాధ్యాయుడు. ఓవైపు వృత్తే దైవంగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, పాఠశాలకు దూరాన్న ఉన్న విద్యార్థులను తన బైక్ పై పాఠశాలకు తీసుకు వస్తూ బడి బాట పట్టిస్తున్నారు. ఆయనే రామభద్రపురం మండలం నాయుడువలస ఎంపియుపి పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జె.సి రాజు. బాలికా విద్యను ప్రోత్సహించడానికి దూరప్రాంతాల విద్యార్థినులకు 25 సైకిళ్లను ఉచితంగా అందజేశారు. తాను గతంలో పని చేసిన మెట్ట వలస యుపి స్కూల్ ను హైస్కూల్ గా అప్ గ్రేట్ చేసేందుకు కృషి చేసారు. నారాయణప్పవలస పాఠశాలలో పని చేసే కాలంలో 5 కిలో మీటర్ల దూరంలో ఉన్న గిరిజన విద్యార్థినులను తన బైక్ పై

అప్పటి మంత్రి పుష్పశ్రీవాణి చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న రాజు

జెసి రాజు

పాఠశాలకు తీసుకు వచ్చేవారు. ఆలిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు బాలికలను చదివిస్తున్నారు. పాతబొబ్బిలి లైబ్రరీకి రూ.70వేలు పుస్తకాలు కొనుగోలుకు నగదు అందజేశారు. ఇతను ఉపాధ్యాయుడు గానే కాకుండా అనేక సామాజిక కార్యక్రమాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. సామాజిక సేవ చేయాలనే ధృక్పథంతో కారుణ్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ బొబ్బిలి రోటరీ క్లబ్ కార్యదర్శిగా, అధ్యక్షులుగా గత ఎనిమిది సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. కోవిడ్ సమయంలో రోటరీ ద్వారా రోగులకు ఆక్సిజన్ అందజేసి 108 మందికి ప్రాణదాత అయ్యారు, నాలుగు నెలల పాటు రిక్షా ద్వారా కోవిడ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సేవలకు గాను అప్పటి రాష్ట్రమంత్రి పుష్ప శ్రీవాణి, కలెక్టర్ సూర్యకుమారి ద్వారా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కార్యాలయాలు, పాఠశాలలు, బస్సు షెల్టర్ల వద్ద సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడంతో పాటు స్థానిక వాటర్ ట్యాంక్ వద్ద రూ.2 లక్షలతో బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేశారు. కేన్సర్, టిబి పేషెంట్లకు ప్రతి నెలా మందులకు నగదు అందజేస్తున్నారు. ఆరుసార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పి.పి యూనిట్లో మందులు నిల్వ నిమిత్తం రూ.80వేలతో ఇన్వటర్ను,స్థానిక పోలీస్ స్టేషన్లో మరో రూ.85 వేలతో మరో ఇన్వర్టర్ అందజేశారు.

జాతీయ విద్యావిధానం..పాఠశాలలు మూత

డిఎస్‌పితో కలిసి విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న జెసి రాజు

ప్రభుత్వ పాఠశాలలు మూతపడే దిశగా కేంద్రప్రభుత్వం జాతీయ విద్యావిధానాన్ని తీసుకువచ్చిందని ఈ సంస్భంగా జెసి రాజు తెలిపారు. జాతీయ విద్యా విధానాన్ని ఏ రాష్ట్రంలోనూ ప్రవేశపెట్టనప్పటికీ మోడీ మెప్పు కోసం ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. ఈ విద్యావిధానాన్ని కాషాయికారణ, మతాన్ని పెంపొందించేందుకు తీసుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వార్థప్రయోజనాల కోసం ఈ విధానాన్ని తీసుకు వచ్చిందన్నారు. సిపిఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలబెట్టుకోకుండా ఉద్యోగులను మోసం చేసారని, ఇపుడు జిపిఎస్ అంటూ నయవంచన చేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 117 వలన విద్యార్థులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు నష్టం కలుగుతుందని తెలిపారు.

ఉత్తమ ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాలు

ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉత్తమ ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని ఎమ్మార్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. విజయ్ కుమార్ అన్నారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. మరిన్ని విశేషాలు ఆయన మాటల్లోనే...

నా హయాంలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు 312 మంది విద్యార్థుల నుంచి 508 విద్యార్థుల వరకూ పెరిగేలా కృషి చేశాను. సబ్జెక్ట్ టీచర్స్‌ని గ్రేడింగ్ చేసి విద్యార్థుల బోధనలలో మెరుగుదల చూపేందుకు ప్రణాళికలతో కూడిన విద్యాబోధనలు అందిస్తున్నాం. విద్యార్థి ప్రోగ్రెస్ కార్డులను ఎప్పటికప్పుడు పేరెంట్స్‌కి చేరవేసి విద్యార్థి పురోగతి సాధించే దిశగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని సకాలంలో పాఠ్యాంశాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. 2022 ఏడాది ఏడుగురు ట్రిబుల్ ఐటీ సాధించారు. ఈ ఏడాది ట్రిబుల్ ఐటీ ఒకరు, ఎన్ఎంఎంఎస్ ఒకరు సాధించారు. ఈ ఏడాది 92 మంది విద్యార్థులు టెన్త్ చదువుతున్నారు. వీరిని గ్రేడ్లుగా విభజించి వెనుకబడ్డ విద్యార్థులకు స్పెషల్ క్లాస్‌లు నిర్వహించి విద్యాభివృద్ధిలో ముందడుగు వేయిస్తున్నాం. వీటితో పాటు అసైన్మెంట్స్, వీక్లీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. నాడు నేడులో రూ. 1.6 కోట్లు మంజూరుతో ఎనిమిది అదనపు తరగతి గదులు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. సాంకేతిక ఆధారిత బోధనా పరికరాలు 8, స్మార్ట్ టీవీలు రెండు ప్రభుత్వం అందించింది. వీటి ద్వారా ప్రపంచంలో జరుగుతున్న విద్యాబోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ఉపాధ్యాయులు నాతో సహకరిస్తూ అంకితభావంతో బోధనలు అందిస్తున్నారు. అందుకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని మరింత స్ఫూర్తిగా తీసుకొని విద్యాభివృద్ధికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

డిజిటల్ బోధనతో మార్పు

ప్రజాశక్తి- గుర్ల

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించడంతో పాటు డిజిటల్ బోధనతో మార్పు తీసుకొస్తోందని గుర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ఉమామహేశ్వర రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు మంచి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. అయితే ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన బైజూస్ ట్యాబ్‌లలో పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలు లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉంది. ఉన్నత పాఠశాలల్లో 3,4,5,తరగతులను విలీనం చేయడం, ఎస్ జిటిలు బదులు స్కూల్ అసిస్టెంట్‌లు పాఠాలు బోధించడం ఉపాధ్యా యులు, విద్యార్థులు కొంత ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. ఈ నేపథ్యం లోనే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు కూడా నిర్వహించారు.

సమాజంలో మంచి గుర్తింపు

ప్రజాశక్తి- గుర్ల

ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని వల్లాపురం జెడ్‌పి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వడ్డాది అప్పారావు అన్నారు. వృత్తినే ధైవంగా భావించి విద్యార్థులకు చదువు చెప్పడం ఎంతో అదృష్టమని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే ఉపాధ్యాయుల లక్ష్యమన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ మంచి మార్గంలో నడుచుకోవా లన్నారు. గతంలో చీపురుపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో పనిచేసిన సమయంలో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. తన సర్వీసు లో సుమారు వంద మంది విద్యార్థులు వివిధ ఆటల పోటీలలో రాణించారన్నారు. వారిలో కొంతమంది జాతీయ స్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. కబడ్డీలో జాతీయ స్థాయిలో బంగారు పతకం కైవసం చేసుకున్నారన్నారు. బొమ్మన రామారావు మాస్టారు తనకు ఆదర్శమని తెలిపారు.

అత్యుత్తమ విద్యాబోధనే లక్ష్యంగా..

గంట్యాడ హైస్కూల్ హెచ్ఎం ఎ.ఝాన్సీ

ప్రజాశక్తి-గంట్యాడ

గంట్యాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎ.ఝాన్సీ తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి'కి ఆమె ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆమె మాటల్లోనే...

గంట్యాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 500 మంది విద్యార్థులు, 25 మంది ఉపాధ్యాయులు, ఐదుగురు బోధనేతర సిబ్బంది ఉన్నారు. పాఠశాలకు నాడు-నేడు రెండో దశలో భాగంగా రెండు అదనపు తరగతి గదులు, తాగునీటి సరఫరా, బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్, తదితర సౌకర్యాలు కల్పించాం. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు పక్కాగా మెనూ అమలు చేస్తూ పౌష్టికాహారం అందిస్తున్నాం. విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించేందుకు అన్ని తరగతుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్స్ ఏర్పాటుచేయించాం. విద్యార్థులందరికీ మూడు జతల యూనిఫాం, బ్యాగ్, బెల్ట్, పాఠ్య, నోట్ పుస్తకాలు, షూ, సాక్సులు, డిక్షనరీ ఉచితంగా అందజేశాం. తొమ్మిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ చేశాం. అత్యుత్తమ విద్యాబోధన అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నాం.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

కలవచర్ల జెడ్‌పి హైస్కూలు హెచ్ఎం సంజీవరావు

ప్రజాశక్తి- గుర్ల

అన్ని వృత్తిల్లోకి ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని కలవచర్ల జెడ్‌పి హైస్కూలు హెచ్ఎం జి.సంజీవరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించడంతో పాటు వారిని సరైన మార్గంలో నడుచు కునేలా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు..

విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారిపై తగిన శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు.

తన వద్ద విద్యనభ్యసించిన వారు డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా విధులు నిర్వహించడం చాలా గర్వంగా ఉందని తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

మెట్టపల్లి జెడ్‌పి హైస్కూలు హెచ్ఎం విజయ్‌కుమార్

ప్రజాశక్తి-చీపురుపల్లి

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని మెట్టపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆర్.విజయ్‌కుమార్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆజాద్ గురువులను సత్కరించడం ఉపాధ్యాయ వృత్తికి అంత గొప్ప ప్రాధాన్యత ఉందో అర్థమవుతుంది.

రాష్ట్రపతిగా ఎన్నికైన వెంటనే ఆయనకి విద్య చెప్పే గురువులను సత్కరించారని అన్నారు. ఈ గురువుల వల్ల ఆ స్థాయికి వచ్చినట్లు దేశ ప్రజలకు తెలిపారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులకు మంచి విద్యా అందించడంలో ఉపాధ్యాయులంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు.

ఉత్తమ విద్యా బోధనతో గురువుకు గౌరవం

ప్రధానోపాధ్యాయులు అరుంధతి

ప్రజాశక్తి - పార్వతీపురం

ఉత్తమ విద్యా బోధన వల్ల గురువులకు గౌరవం దక్కుతుందని, ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలని తాళ్ల బురిడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అరుంధతి అన్నారు. నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడారు. మరిన్ని విశేషాలు ఆమె మాటల్లోనే.. బోధనపరమైన ప్రణాళికలతో విద్యార్థులకు బోధనలు అందించడం వల్ల 2022-2023 సంవత్సరం టెన్త్ పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాం. హేమలత 564 మార్కులను, శిరీష 550 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు కనబరిచారు. వీరిలో హేమలతకి ట్రిబుల్ ఐటీ సీటు కూడా దక్కింది. ఈ ఏడాది మొత్తం 200 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 25 మంది విద్యార్థులు పదోతరగతి చదువుతున్నారు. వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, వారాంతరపు పరీక్షలు, అసైన్మెంట్స్ చేయిస్తున్నాం. నాతో కలిపి 11 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. నాన్ టీచింగ్ నలుగురు, ఆయా ఒకరు పని చేస్తున్నారు. నాడు నేడులో రూ.62 లక్షలు మంజూరు కాగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎ.ఝాన్సీ
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గంట్యాడ, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డి.నాగమణి, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తెట్టంగి
సిహెచ్.రత్నాకర్, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బిటివాడ
ఎస్.సుంబోరా, ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వీరఘట్టం
బి.అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాధమికోన్నత పాఠశాల, కిమ్మి
మరియు ఉప్యాధాయులు, సిబ్బంది, వీరఘట్టం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
వి.వి.వి.ఎస్.సుబ్రమణ్యం
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుడతనాపల్లి, గంట్యాడ మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎస్.ఆర్.ఎల్.శాస్త్రి
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామతీర్థం, నెల్లిమర్ల మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డి.శోభారాణి
ప్రధానోపాధ్యాయురాలు
మరియు ఉపాధ్యాయుల బృందం
T.R.M.M
బాలికల ఉన్నత పాఠశాల
ఆడబడివీధి, పార్వతీపురం, పార్వతీపుర మన్యం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
తాళ్ళబురిడి, పార్వతీపురం మన్యం జిల్లా
జి.అరుంధతి
ప్రధానోపాధ్యాయులు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జె.బి.ధనుంజయ రాజు
MA, B.Ed,
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెలగవలస, తెర్లాం మండలం, విజయనగరం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మీసాల వెంకటేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది - ప్రభుత్వ ఉన్నత పాఠశాల
గజపతినగరం, విజయనగరం జిల్లా

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బి.గోవిందరెడ్డి
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది,
డిఆర్ డివిఎం ఎంపిఎల్ హైస్కూల్ - బెలగాం, పార్వతీపురం

ఉపాధ్యాయ మిత్రులకు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సిహెచ్.రవితేజ
కరస్పాండెంట్
NEW CENTRAL SCHOOL
An English Medium School for Boys & Girls
Nursery to X Std. Day cum Residential
Balaji Nagar, Vizianagaram. Ph: 08922-235227,Cell:9440192056,8019222153

అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
కె.చంద్రశేఖర్ కుమార్, ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, చీపురుపల్లి, విజయనగరం జిల్లా